



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 | సంచిక : 351 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | మంగళవారం 5 ఆగస్టు 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# కాళేశ్వరం అవకతవకలకు కేసీఆరే ప్రత్యక్ష బాధ్యుడు

- కాళేశ్వరం అక్రమాలకు కేసీఆరే ప్రత్యక్ష బాధ్యుడని నిర్ధారణ
- ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన జస్టిస్ ఘోష్ కమిషన్
- మాజీ మంత్రులు, ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్ల ప్రమేయంపై స్పష్టత
- ఎల్&టీ సహా కాంట్రాక్టు సంస్థలకూ బాధ్యతల ఖరారు
- నివేదిక సారాంశంపై తెలంగాణ కేబినెట్‌లో చర్చకు రంగం సిద్ధం



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో సంచలనం సృష్టించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన భారీ అవకతవకలకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా పూర్తి బాధ్యత వహించాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో తేల్చిచెప్పింది. ప్రాజెక్టు ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ మొదలుకొని ధరల సర్దుబాట్లు, కాంట్రాక్టు సవరణలు, ఆర్థిక హామీల వరకు అన్నింటిలోనూ కేసీఆర్ పాత్ర ఉందని కమిషన్ నిర్ధారించింది. ఈ మేరకు అధికారులు అధ్యయనం చేసి సిద్ధం చేసిన నివేదిక సారాంశంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో నాణ్యతా లోపాలు, డిజైన్ల రూపకల్పన, నిర్వహణలో వైఫల్యాలు అంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన జస్టిస్ ఘోష్ కమిషన్, తన తుది నివేదికను జులై 31న ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఆగస్టు 1న ఓ ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రూపొందించిన సారాంశాన్ని సోమవారం జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించనున్నారు.ఈ నివేదికలో కేవలం కేసీఆర్‌నే కాకుండా, పలువురు రాజకీయ, అధికార ప్రముఖులను కూడా బాధ్యులుగా పేర్కొన్నారు. నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ఆర్థిక బాధ్యతల నుంచి తప్పుకున్నారని, మొత్తం వ్యవహారాన్ని కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)పై నెట్టేశారని కమిషన్ అభిప్రాయపడింది. అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి జవాబుదారీతనం లేకుండా అడ్డగోలు ఆదేశాలు జారీ చేస్తూ పరిపాలనా ప్రక్రియను నిర్వీర్యం చేశారని తెలిపింది. అదేవిధంగా, నాటి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి, ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషి.. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణాన్ని అడ్డుకోగల కీలకమైన నిపుణుల కమిటీ నివేదికను తొక్కిపెట్టారని కమిషన్ గుర్తించింది. సీఎం కార్యాలయంలో అదనపు కార్యదర్శిగా పనిచేసిన ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ కీలక దస్త్రాలను కేబినెట్ ముందు ఉంచకుండా నిబంధనలు ఉల్లంఘించారని నివేదికలో ఉంది. కేఐపీసీఎల్ బోర్డు సభ్యులు సైతం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, నేరపూరిత విశ్వాసఘాతుకానికి పాల్పడ్డారని పేర్కొంది.

మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ కాంట్రాక్టర్ ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు పొందే అర్హత లేదని, దెబ్బతిన్న ఏడో బ్లాకును సొంత ఖర్చుతో పునరుద్ధరించాలని కమిషన్ ఆదేశించింది. పలువురు

చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు డిజైన్లలో లోపాలు, నాణ్యత లేమికి బాధ్యులని తేల్చింది. కాంట్రాక్టర్లకు మేలు చేసేలా తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చారని స్పష్టం చేసింది. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ పియర్లు కుంగిపోవడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై 2024 మార్చి 14న జస్టిస్ ఘోష్‌తో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## హైదరాబాదులో దంచి కొట్టిన వర్షం... ట్రాఫిక్ కష్టాలు

- హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం భారీ వర్షం
- జలమయమైన రోడ్లతో పూర్తిగా స్తంభించిన ట్రాఫిక్
- ఐటీ కారిడార్, కోఠి, బేగంబజార్‌లో తీవ్ర ఇబ్బందులు
- రంగంలోకి దిగిన జీహెచ్‌ఎంసీ, పోలీసు బృందాలు
- అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:**భాగ్యనగరాన్ని సోమవారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. పగలంతా ఎండతో అల్లాడిన నగరవాసులకు, సాయంత్రం ఒక్కసారిగా కురిసిన కుండపోత వర్షం ఊహించని కష్టాలను తెచ్చిపెట్టింది. అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో మొదలైన వాన, గంటల తరబడి దంచి కొట్టడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. దీంతో కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని ఐటీ కారిడార్, బేగంబజార్, కోఠి, అమీర్‌పేట, పంజాగుట్ట వంటి కీలక ప్రాంతాల్లో వర్షం ప్రభావం తీవ్రంగా కనిపించింది. రోడ్లపై భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు గంటల తరబడి రోడ్లపైనే చిక్కుకుపోయారు. లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో స్థానిక ప్రజలు ఆందోళనకు గురయ్యారు.పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ), నగర పోలీసు యంత్రాంగం వెంటనే రంగంలోకి దిగాయి. జీహెచ్‌ఎంసీకి చెందిన అత్యవసర బృందాలు రోడ్లపై నిలిచిన నీటిని తొలగించే పనులను ముమ్మరం చేశాయి. మరోవైపు, ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లిస్తూ ట్రాఫిక్‌ను నియంత్రించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో, నగర పోలీసులు ప్రజలకు కీలక సూచనలు జారీ చేశారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. వర్షం తీవ్రత కొనసాగే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షం కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో కూడా అంతరాయం ఏర్పడినట్లు సమాచారం అందింది.

## విద్య ఒక్కటే సనాతన బానిసత్వాన్ని అంతం చేస్తుంది..

కమలహాసన్ సంచలన వ్యాఖ్యలు

- నటుడు సూర్య విద్యా సంస్థ అగరం ఫౌండేషన్ కార్యక్రమంలో కమల్ వ్యాఖ్యలు
- విద్య లేకుండా గెలవడం సాధ్యంకాదన్న నటుడు
- విద్యార్థుల వైద్య విద్య కలలను 'నీట్' నాశనం చేసిందని ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:**సనాతన బానిసత్వాన్ని అంతం చేయగల ఏకైక ఆయుధం విద్యేనని ప్రముఖ సినీ నటుడు, రాజ కీయ నాయకుడు కమల హాసన్ పేర్కొన్నారు. సినీ నటుడు సూర్య విద్యా స్వచ్ఛంద సంస్థ అగరం ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

## కాళేశ్వరం ప్రాజెక్టుపై అప్పులు...

తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచన

- కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తే అప్పులపై వడ్డీని తగ్గించే అంశం పరిశీలిస్తామని హామీ
- ప్రాజెక్టు రుణాల పునర్వ్యవస్థీకరణ కోసం తెలంగాణ నుంచి వినతులు వచ్చాయన్న కేంద్రం
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



**హైదరాబాద్ పెన్ పవర్:**కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసిన తర్వాత అప్పులపై వడ్డీని తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రుణాల చెల్లింపు, రీషెడ్యూల్ మార్పులు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర

వివరాలు 2లో..

## ఇవేం మాటలు?... రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- చైనాతో సరిహద్దులో భారత సైన్యం సరిగా పోరాడలేదన్న రాహుల్
- పరువు నష్టం కేసు దాఖలు చేసిన బీజేపీ నేత
- ఈ కేసుపై స్టే ఇచ్చిన అత్యున్నత న్యాయస్థానం
- ఆచితూచి వ్యాఖ్యలు చేయాలంటూ రాహుల్‌కు హితవు




**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత సైన్యం గురించి చేసిన వ్యాఖ్యలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "దేశభక్తి ఉన్న ఏ భారతీయుడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడు" అని కోర్టు అభిప్రాయపడింది. అయితే, ఈ వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరట లభించింది. ఇటీవల ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మన భారత ఆర్మీ చైనా సరిహద్దులో సరైన విధంగా పోరా డలేదు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నాయకుడు ఒకరు రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టింది. అయినప్పటికీ, కోర్టు ఈ కేసుపై స్టే జారీ చేసింది. రాహుల్ గాంధీ తరపున వాదించిన న్యాయవాది, ఆయన వ్యాఖ్యలను వక్రీకరించారని, సైన్యాన్ని అవమానించే

వివరాలు 2లో..

## పార్లమెంటు భవనంలోకి నిజమైన ఆవును తీసుకెళ్లాలి



- ప్రభుత్వం ఆలస్యం చేస్తే పార్లమెంటుకు గోవులను తరలిస్తామని హెచ్చరిక
- గోవును 'రాష్ట్రమాత'గా ప్రకటించి, గోవధను పూర్తిగా నిషేధించాలని విజ్ఞప్తి
- గో సంరక్షణకు మద్దతిచ్చే అభ్యర్థులకే ఓటు వేయాలని ప్రజలకు పిలుపు
- ప్రతి నియోజకవర్గంలో 'రామధామ్' పేరుతో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచన

వివరాలు 2లో..

## రాష్ట్రపతితో ప్రధాని, హెూంమంత్రి వరుస భేటీలు.. జమ్ము కశ్మీర్ కోసమా?

- రాష్ట్రపతితో గంటల వ్యవధిలో భేటీ అయిన ప్రధాని, హెూంమంత్రి
- జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరణ కోసమంటూ ప్రచారం
- ఆర్టికల్ 370ను రద్దు చేసి ఆరేళ్లు

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వరుసగా సమావేశమయ్యారు. ఆదివారం గంటల వ్యవది లోనే వీరు రాష్ట్రపతితో భేటీ అయ్యారు. ఈ వరుస సమావేశాలపై అధికారిక



వివరాలు 2లో..

## ప్రతి భారతీయుడి ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం అదే

- తిరస్కరించు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు అనే విధానం అనుసరిస్తోందని ఎద్దేవా
- మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేశారన్న రమేశ్
- చైనా మన భూభాగంలోకి చొరబడలేదని ప్రధాని క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపణ

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశభక్తి కలిగిన ప్రతి భారతీయుడు అనేక ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ, సమాధానాలు ఇవ్వడానికి బదులు, మోదీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా 'తిరస్కరించు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు' అనే విధానాన్ని అనుసరిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ విమర్శించారు. 2020లో గాల్వాన్ లోయలో మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. కానీ ఆ తర్వాత మాట్లాడిన ప్రధానమంత్రి,

వివరాలు 2లో..



## రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలనుకుంటోంది

నిరాహారదీక్ష సందర్భంగా కవిత



- బీసీ రిజర్వేషన్ల కోసం నిరాహారదీక్షను ప్రారంభించిన కవిత
- ముస్లింలను మినహాయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్
- ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలన్న కవిత

వివరాలు 2లో..

## కేసీఆర్, హరీశ్ వద్ద ఎన్ని కోట్లు ఉంటాయో ఊహించవచ్చు

- కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ల వద్దే కోట్లు దొరుకుతున్నాయన్న కోమటిరెడ్డి
- కాళేశ్వరం అవినీతిపై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతోందని వెల్లడి
- కవిత ఎవరో తనకు తెలియదని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:**కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫోన్ ట్యాపింగ్ లో ఉన్న ఎవరైనా జైలుకు వెళ్లక తప్పదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ల వద్దే కోట్లు దొరుకుతున్నాయంటే... ఆ సమయంలో అధికారంలో



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఊపు కనిపిస్తుంది కానీ.. గ్రౌండ్ లెవెల్ లో లేనట్లుందిగా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లా పర్యటనల్లో ఊపు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వైసీపీ గత ఐదేళ్ల పాలనపై మాత్రం ప్రజల మనసుల నుంచి తొలగిపోలేదు. జిల్లా పర్యటనలు సక్సెస్ అయినంత మాత్రాన సరిపోదు. గ్రౌండ్ లెవెల్ లో ఓటు బ్యాంకును పెంచుకునే ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. కానీ జగన్ ఆ పని చేయకుండా తాను జిల్లాల్లో పర్యటిస్తూ కేవలం క్యాడర్, లీడర్ కు దగ్గరవుతున్నారు తప్పించి గత ఎన్నికల సమయంలో దూరమయిన వర్గాలను దగ్గరకు చేసుకునే ప్రయత్నం మాత్రం చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం పర్యటనలతోనే పార్టీకి హైప్ తెచ్చే ప్రయత్నం కొంత వరకూ సక్సెస్ అవుతుందేమో కాని, గెలిచేటంత లేదని మాత్రం వైసీపీ నేతలే చెబుతున్నారు.

**జగన్ జిల్లాల పర్యటనలు...**

జగన్ జిల్లాల పర్యటనలు కూడా అధికార పక్షానికి విమర్శలు చేయడానికి ఊతమిచ్చే విధంగానే మారుతున్నాయి. పరామర్శల పేరుతో జగన్ జైలు యాత్రలు చేస్తున్నారు తప్పించి ప్రజలకు ఉపయోగపడే పర్యటనలు చేయడం లేదని పార్టీ నేతలే అంటున్నారు. ఇప్పటి వరకూ కేసులు నమోదయి జైళ్లలో ఉన్న నేతలను, జిల్లాల్లో పార్టీ ముఖ్య నేతల పరామర్శలకే పరిమితమవుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై జగన్ క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను పార్టీ నేతలకు, కార్యకర్తలకే వదిలేశారు. తాను మాత్రం ఇప్పటి వరకూ ప్రజా సమస్యలపై ఆందోళనకు మాత్రం దిగలేదన్నవిమర్శలు సొంత పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి. రైతుల సమస్యలపై గుంటూరు, పొదిలి, బంగారు పాళ్యం వెళ్లినప్పటికీ ఎక్కువ యాత్రలు నేతల పరామర్శకేనని అంటున్నారు.

**2019 ఎన్నికలకు ముందు...**

2019 ఎన్నికలకు ముందు జరిగిన విషయాలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. గతంలో జగన్ వివిధ అంశాలపై నిరాహార దీక్షలతో పాటు ధర్నాలుకూడా చేశారని, కానీ ఇప్పుడు ఆందోళన విషయంలో మాత్రం పాలు పంచుకోకుండా నేతలకే అప్పజెప్పడంపై కొందరు నేతలు కూడా అభ్యంతరం తెలుపుతున్నారు. ఆ దీక్షలు.. ధర్నాలు జగన్ ను లీడర్ గా చేశాయి. కానీ ఇప్పుడు మాత్రం పరామర్శలకు, ఓదార్పు యాత్రలకు మాత్రమే పరిమితమవుతున్నారని, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై అధికార పార్టీ దూకుడు పెంచుతుంటే జగన్ మాత్రం నిదానంగా వ్యవహరించడం మాత్రం క్యాడర్ ను కూడా ఒకింత అయోమయంలోకి నెడుతుంది. ఇప్పటికైనా జగన్ ప్రజా సమస్యలపై నేరుగా పోరాటం చేస్తే గెలుపునకు దగ్గరవుతామన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# పార్లమెంటు భవనంలోకి నిజమైన ఆవును తీసుకెళ్లాలి

కొత్త పార్లమెంటు భవనంలోకి సజీవమైన గోవును తీసుకెళ్లి, దాని ఆశీస్సులు పొందాలని శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద డిమాండ్ చేశారు. నాడు పార్లమెంటులోకి ప్రవేశించేటప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో పట్టుకున్న రాజదండం (సెంగోల్)పై ఆవు ప్రతిమ ఉన్నప్పుడు, నిజమైన ఆవును ఎందుకు లోపలికి తీసుకెళ్లకూడదని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే, దేశవ్యాప్తంగా గోవులను సేకరించి పార్లమెంటుకు తరలిస్తామని ఆయన హెచ్చరించారు.
ఢిల్లీలో విలేకరులతో మాట్లాడిన ఆయన, గోవుకు సంబంధించిన పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. గోవును 'రాష్ట్రమాత'గా ప్రకటించాలన్న డిమాండ్‌కు తమ ధర్మ సంసద్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. భారతదేశంలో గోవధను పూర్తిగా నిషేధించాలని, ప్రస్తుత పాలకులు ఈ విషయంలో తమను సంతృప్తిపరచలేదని ఆయన వ్యాఖ్యానించారు. "పాలు ఇచ్చే ఆవులను వధిస్తుంటే అమృత కాల ఉత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉంది" అని ఆయన అన్నారు.
గో సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఒక ఉద్యమం చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 గోవులతో 'రామధామ్' పేరుతో ఆశ్రయ కేంద్రాలు నిర్మించాలని ప్రతిపాదించారు. గోవుల సంరక్షణ చేపట్టే వారికి ఆర్థిక ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. ఉదాహరణకు, 100 ఆవులను సంరక్షించే వ్యక్తికి నెలకు రూ. 2 లక్షలు ఇవ్వాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గో సంరక్షణకు, సంబంధిత చట్టాలకు మద్దతిచ్చే అభ్యర్థులను మాత్రమే ప్రజలు ఎన్నుకోవాలని శంకరాచార్య కోరారు. అదేవిధంగా, మహారాష్ట్ర ప్రభుత్వం గోవును గౌరవించేందుకు ఒక ప్రత్యేక ప్రోటోకాల్‌ను రూపొందించాలని, దానిని ఉల్లంఘించిన వారికి కఠిన జరిమానాలు విధించాలని డిమాండ్ చేశారు.

## రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలనుకుంటోంది

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తాజాగా మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణలో సగ భాగం బీసీలు ఉన్నారని... వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలనే సంకల్పంతో తాము దీక్ష చేపట్టామని చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పినట్టు బీసీలకు న్యాయం చేయాలని కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటపడుతున్నామని... కానీ ఎలాంటి ప్రయోజనం కనిపించడం లేదని అన్నారు.
స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసిన కవిత... రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని దుయ్యబట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ధర్నాచౌక్ వద్ద కవిత 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దీక్షకు ముందు బీఆర్ అంబేద్కర్, పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... బీసీ బిల్లుపై బీజేపీ లేవనెత్తిన అనుమానాలను సీఎం రేవంత్ నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇవ్వాలని అన్నారు. ముస్లింలను మినహాయించి కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని
డిమాండ్ చేశారు. కానీ బీజేపీ మీద నెపం నెట్టి రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు.
ముస్లింలను మినహాయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని సీఎం చెబితే... అప్పుడు బీజేపీ ఎందుకు ఒప్పుకోదో తామూ చూస్తామని అన్నారు. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో ప్రత్యేకంగా బిల్లు పెట్టాలని కోరారు. రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ దిశగా కృషి చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదానికి పంపి, తెలంగాణ ప్రభుత్వం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు.

## కేసీఆర్, హరీశ్ వద్ద ఎన్ని కోట్లు ఉంటాయో ఊహించవచ్చు

- మొదటి పేజీ తరువాయి

ఉన్న కేసీఆర్, హరీశ్ రావు వద్ద ఎన్ని కోట్లు ఉంటాయో ఊహించవచ్చని అన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతోందని... కేబినెట్ సమావేశం తర్వాత అన్ని విషయాలను వెల్లడిస్తారని చెప్పారు. సీఎం రేవంత్ గురించి మాట్లాడుతూ... రేవంత్ జూనియర్ అయినప్పటికీ సీనియర్లను గౌరవిస్తున్నారని కోమటిరెడ్డి కితాబునిచ్చారు. పార్టీలో అందరూ ఒక టీమ్ లా పనిచేస్తున్నామని చెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ ను కట్టనివ్వబోమని, శ్రీశైలం ప్రాజెక్ట్ ను
కాపాడతామని తెలిపారు. నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులపై తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యవహారం గురించి ప్రశ్నించగా... ఆమె ఎవరో తనకు తెలియదని అన్నారు.

## విద్య ఒక్కటే సనాతన బానిసత్వాన్ని అంతం చేస్తుంది..

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు వేరే ఏ ఆయుధాన్ని చేతిలోకి తీసుకోకుండా కేవలం విద్యను మాత్రమే గట్టిగా పట్టుకోవాలని కమల్ సూచించారు. "విద్య లేకుండా మనం గెలవలేం. ఎందుకంటే బహుసంఖ్యాక మూరు?లు (మూదర్గల్) మిమ్మల్ని ఓడించగలరు. అందుకే మనం విద్యను గట్టిగా పట్టుకోవాలి" అని ఆయన అన్నారు. విద్యా వ్యవస్థలు, సామాజిక సాధికారతపై ప్రభుత్వం పెట్టుబడి పెట్టాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

**నీట్‌పై కమల హాసన్ ఆగ్రహం**

2017 నుంచి అమల్లో ఉన్న 'నీట్' విధానాన్ని కమల హాసన్ తీవ్రంగా విమర్శించారు. ఇది ఆర్థికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల విద్యార్థుల వైద్య విద్య కలలను నాశనం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "వచ్చే ఏడాది ఇలాంటి డాక్టర్లను మీరు చూడలేరు. 2017 తర్వాత ఈ పిల్లలు తమ ప్రయత్నాలను కొనసాగించలేకపోతున్నారు. అందుకే మేము నీట్‌ను వ్యతిరేకిస్తున్నాం. ఆ చట్టం ఇలాంటి పిల్లల చదువులను అడ్డుకుంది" అని ఆయన అన్నారు. కేవలం విద్య మాత్రమే ఆ చట్టాన్ని మార్చగల శక్తిని ఇస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

**సినిమా.. సామాజిక సేవపై వ్యాఖ్యలు**

సినిమాలో మంచి నటనకు కిరీటం లభిస్తే, సామాజిక సేవకు ముళ్ల కిరీటం లభిస్తుందని కమల్ అన్నారు. ఆ ముళ్ల కిరీటాన్ని స్వీకరించడానికి బలమైన హృదయం కావాలని, ఎందుకంటే సామాజిక సేవను ఎవరూ మన కోసం చేయరని, మనమే చేయాలని ఆయన పేర్కొన్నారు.

**సీఎంతో కమలహాసన్ సంభాషణ**

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో నిన్న జరిగిన తన సంభాషణను గుర్తు చేసుకుంటూ సామాజిక సేవ చేసే స్వచ్ఛంద సంస్థలు డబ్బు అడగడం లేదని, కేవలం పని చేయడానికి అనుమతి మాత్రమే కోరుతున్నాయని తాను ముఖ్యమంత్రితో
చెప్పినట్టు కమల్ తెలిపారు. దీనిపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. ఈ గొప్ప కారణంలో భాగం కావడం తనకు గర్వకారణమని అన్నారు. నాయకత్వం అంటే ఒక స్థానంలో కూర్చుని పాలించడం కాదని, సమాజంలో కనిపించకుండా సేవ చేయడం అని కమల్ పేర్కొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై అప్పులు...

- మొదటి పేజీ తరువాయి

ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణల పునర్వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని తెలిపారు. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికిల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పోరేషన్ రుణాలు ఇచ్చాయని వెల్లడించారు. పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు వివిధ మార్గాల్లో నిధులు సేకరిస్తాయని, వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే 2024 డిసెంబరుకు ఆర్ఈసీ పొడిగించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యాకే రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయిస్తామని స్పష్టం చేశారు.

## ఆదోని హైస్కూల్లో 'నో అడ్మిషన్' బోర్డు చూసి చాలా ఆనందించాను

- మొదటి పేజీ తరువాయి

బతిమాలుతున్నారని ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ చెప్పడం ప్రభుత్వ విద్యకు దక్కిన గౌరవం" అని లోకేశ్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్‌తో పాటు, ఉపాధ్యాయులు, సిబ్బందికి మంత్రి లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలోనూ ఇలాంటి బోర్డులు కనిపించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కలిగించిన ఉపాధ్యాయులే 'ఏపీ మోడల్ ఎడ్యుకేషన్'ను తీర్చిదిద్దే నిజమైన రథసారథులు అని మంత్రి లోకేశ్ కొనియాడారు.

## ఇవేం మాటలు?... రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

ఉద్దేశం రాహుల్ గాంధీకి లేదని కోర్టులో వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, పరువు నష్టం కేసుపై స్టే ఇచ్చింది. అయితే, రాహుల్ గాంధీ వంటి బాధ్యతాయుత రాజకీయ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కోర్టు సూచించింది.

## రాష్ట్రపతితో ప్రధాని, హోంమంత్రి వరుస భేటీలు.. జమ్ము కశ్మీర్ కోసమా?

- మొదటి పేజీ తరువాయి

ప్రకటన వెలువడనప్పటికీ, పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసమే ఈ భేటీలు జరిగాయని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. బ్రిటన్, మాల్దీవుల పర్యటన తర్వాత రాష్ట్రపతిని ప్రధాని నరేంద్ర మోదీ కలవడం ఇదే మొదటిసారి. ఆ తర్వాత కొన్ని గంటలకు రాష్ట్రపతితో అమిత్ షా సమావేశమయ్యారు. హోంమంత్రి ఆ తర్వాత జమ్ము కశ్మీర్ నేతలను కలిశారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. అదే ఆగస్టు 5కు రెండు రోజుల ముందు కీలక భేటీలు జరగడం గమనార్హం. కచ్చితమైన గడువును నిర్దేశించనప్పటికీ, రాష్ట్ర హోదా పునరుద్ధరణకు పలుమార్లు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు.

## ప్రతి భారతీయుడి ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం అదే

- మొదటి పేజీ తరువాయి

చైనా మన భూభాగంలోకి చొరబడలేదంటూ క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపించారు. జవాబుదా రీతనం నుంచి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వం ఎలాంటి పరిస్థితినైనా సృష్టించగలదని జైరామ్ రమేశ్ మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా బహిరంగ మద్దతు ప్రకటించినప్పటికీ మోదీ నుంచి ఎటువంటి స్పందన లేదని ఆరోపించారు. చైనా మన భూభాగాన్ని ఆక్రమించిందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన కొన్ని గంటల తర్వాత జైరామ్ రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## వైఎస్ షర్మిలపై పార్టీ అధిష్ఠానానికి ఎలాంటి ఫిర్యాదు చేయలేదు: కిల్లి కృపారాణి

**పీసీసీ చీఫ్ మార్పుపై అనుమానాలు వద్దన్న కృపారాణి**

**షర్మిల వర్కింగ్ స్టైల్ ఆమెదని వ్యాఖ్య**

**పీవోకేను భారత్ ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయిందని ప్రశ్న**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ మార్పు అంశం గురించి ఆ పార్టీ నేత, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పీసీసీ చీఫ్ మార్పుపై ఎలాంటి అనుమానాలు వద్దని ఆమె అన్నారు. ప్రస్తుత పీసీసీ చీఫ్ షర్మిలపై పార్టీ అధిష్ఠానానికి ఎలాంటి ఫిర్యాదు చేయలేదని చెప్పారు. అయినా షర్మిల వర్కింగ్ స్టైల్ షర్మిలదేనని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయంతో కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని... అయినా, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంపై చంద్రబాబు ఒత్తిడి తీసుకురావడం లేదని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ ను అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని అడిగితే... కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన సమాధానం లేదని ఎద్దేవా చేశారు. 2014 నుంచి కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని... పీవోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయిందని ప్రశ్నించారు.
నెహ్రూ, ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని అన్నారు. రాజా హరిసింగ్ సమయంలోనే శ్రీనగర్ కు పాక్ దళాలు వచ్చాయని... అప్పుడు నెహ్రూ సహాయాన్ని హరిసింగ్ కోరారని చెప్పారు. ఐక్యరాజ్యసమితి ఆదేశం మేరకే ఎల్వోసీ ఏర్పాటయిందని తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ కు మద్దతిస్తే... ఆయన సుంకాల పేరుతో భారత్ ను బాదేస్తున్నారని విమర్శించారు.

## పాము కమలమ్మ భౌతిక కాయానికి పూలమాలు వేసి నివాళులర్పించిన తోటకూరి శ్రీనివాస్



హైదరాబాద్ పెన్ పవర్:

ఈ రోజున పెద్ద వంగర మండలం అవుతాపురం గ్రామంలో పాము కమలమ్మ(83) మరణించగా వారి యొక్క కుటుంబాన్ని పెద్ద వంగర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ పరామర్శించి ఆ భౌతిక కాయానికి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమెలేని లోటును ఎవరు తీర్చలేరని మీరు మనోధైర్యాన్ని కోల్పోవద్దని చెప్పి ఎల్లవేలల కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని చెప్పడం జరిగింది ఇందులో భాగంగా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రవి.గద్దల సుధాకర్.బెల్లంకొండ సాగర్.కోతి శ్రీకాంత్.బెల్లంకొండ సంపత్. బోదపెల్లి సందీప్.సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమాచారి తదితరులు పాల్గొనడం జరిగింది

## అత్యంత వైభవోపేతంగా పదకొండు నైవేద్యాల మసీద్ పురం

● శ్రీ లక్ష్మి నరసింహస్వామి రెండవ సోమవారం శ్రావణమాసం ఉత్సవాలు.

హైదరాబాద్ పెన్ పవర్: కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు మండల పరిధిలోని మసిద పురం గ్రామం లొ వెలసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి రెండవ సోమవారం శ్రావణమాసం ఉత్సవాలు ఎమ్మిగనూరు శాసనసభ్యులు
డాక్టర్ బివిసహకారం తోకర్నూలు దేవాదాయ ధర్మదాయ శాఖడిప్యూటీ కమీషనర్ పి.గురుప్రసాద్,అసిస్టెంట్ కమీషనర్బి. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మసీద్ పురం ఆలయ కార్యనిర్వాహణాధికారి పి సి. రామ్ ప్రసాద్ నేత్రుత్వంలో ఆలయ సిబ్బంది సుబ్బయ్య ఆచారి,
ఆలయ అర్చకులు ఈరన్న స్వామి, తదితరులు పాల్గొని చేసిన ఏర్పాట్లతో శ్రావణమాస ఉత్సవాలు లో భాగంగా రెండవ సోమవారం పెద్దఎత్తున పాల్గొన్న స్వామి వారి భక్తులు శ్రీ లక్ష్మి నరసింహస్వామికి పదకొండు నైవేద్యాలను సమర్పించి తమ ప్రత్యేక మొక్కులతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు కర్నూలు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సేవా సమాజ్ ట్రస్ట్ సభ్యులు చిరంజీవి రాంబాబు, అశోక్ కుమార్ ల బృందం చే అన్నప్రాసదం వితరణ చేశారు. ఈ సందర్బంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సేవా సమాజ్ ట్రస్ట్ సభ్యులు చిరంజీవి రాంబాబు, అశోక్ కుమార్ ఎక్కడా లేని విధంగా మసీద్ పురం శ్రీ లక్ష్మి నరసింహస్వామికి పదకొండు నైవేద్యాలను ప్రత్యేక మొక్కులు గా భక్తులు శ్రీ లక్ష్మి నరసింహస్వామికి రెండు నైవేధ్యాలు, స్వామి వారి తల్లి రాణి ఛటిమాభాయ్ కు రెండు నైవేధ్యాలు,తమ్ముడు జాలాప్ప స్వామి కి రెండు నైవేధ్యాలు,అకాశ్ భరం స్వామి కి రెండు నైవేధ్యాలు, ఆంజనేయస్వామి కి ఒక నైవేద్యం, నాగప్ప కట్టకు ఒక నైవేద్యం, గ్రామ దేవతకు ఒక నైవేద్యం చొప్పున భక్తులు మొత్తం పదకొండు నైవేద్యాలను సమర్పిస్తారని తెలిపారు. ఇలా సమర్పించిన నైవేధ్యాలలోని అన్నప్రాసదం ను తీసుకొని, మేము మావంతు గా సాంబార్, కరీ, మజ్జిగ తో కలిపి తిరిగి ఆ అన్నప్రసాదం ను భక్తులకు అందజేస్తున్నామని, ఈ స్వామి మాఇంటి ఇలావేల్పు గా ఉన్నాడని, గత ఎనిమిది సంవత్సరాలనుండి ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.
అనంతరం
ఆలయ కార్యనిర్వాహణాధికారి పిసి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ మసీద్ పురం గ్రామం లో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి శ్రావణమాసం ఉత్సవాలను పురస్కరించుకొని నాలుగు సోమవారములు, నాలుగు గురువారములు వచ్చాయని, అందులో భాగంగా ఈరోజు రెండవ సోమవారం ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర నుండి భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారని, అందుకు అనుగుణంగా దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ట్యాంకర్ ల ద్వారా మంచినీటి సదుపాయం, మహిళలకు తడికల పందిళ్ళ తో ఏర్పాటు చేసిన తాత్కాలిక మరుగుదొడ్లు, ఇబ్బంది లేకుండా స్వామి వారి దర్శనం తదితర వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులు భక్తి శ్రద్దలతో వచ్చి స్వామి వారికి ప్రశాంతంగా తమ ప్రత్యేక మొక్కులు తీర్చుకోవాలని సూచించారు.

## 'కృతజ్ఞత' రూపం దాల్చిన 'జగ్గారెడ్డి కన్నీరు'

హైదరాబాద్ పెన్ పవర్:




తన అనుచరుడు చేసిన సహాయాన్నీ ప్రస్తావిస్తున్న సందర్భంలో 'కృతజ్ఞత రూపంలో' గుండెలోతుల్లో నుండి తన్నుకొని వస్తున్నా దుఃఖానికి నిశ్చేస్తుడుగా మారిని జగ్గారెడ్డి. సోమవారం నాడు కొండాపూర్ మండలం, మల్కాపూర్ గ్రామ పరిధిలో ఒక గార్డెన్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహిచారు. తన ముఖ్య అనుచరులలో ఒక వ్యక్తి తక్షణమే స్పందించి తనను ఆదుకొన్న ఘట్టం పట్ల కృతజ్ఞత తెలియచేస్తున్న సందర్భంలో కృతజ్ఞతతో "నిశ్చేష్టుడు" గా స్తంభించిపోయి అచేతనమై, నిశ్శబ్దంగా ఉండిపోయిన 'జగ్గారెడ్డి'. ఈ సంఘటన సభలో పాల్గొన్న ప్రతి ఒక్క హృదయాల్ని పిండివేసింది.

# ఆర్. టీ. సి. బస్సులలో 15 ఆగస్టు నుంచి మహిళా శక్తీ..

● అమలుకు సిద్ధం అవుతున్న ఆర్ టీ సి సిబ్బంది.
● సిబ్బంది కి సూచనలు ఇచ్చిన డిపో మేనేజర్ సి. మద్దిలేటి నాయుడు.



హైదరాబాద్ పెన్ పవర్: ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 04,రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా చేపట్టిన మహిళా శక్తి యోజన మహిళలకు టికెట్లు ఎలా ఇష్యూ చేయాలి అన్న విషయం పై సోమవారం ఎమ్మిగనూరు డిపో మేనేజర్ సి. మద్దిలేటి నాయుడు సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ సి. మద్దిలేటి నాయుడు
మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి చే కొత్త బస్సుల ను ప్రారంభించేందుకు సుమారు ఏపీఎస్ఆర్టీసీ ఎమ్మిగనూరు బస్టాండ్కు నాలుగు సార్లు రావడం జరిగిందని,వచ్చిన ప్రతిసారి మహిళలకు ఉచిత బస్సులను త్వరలోనే ప్రారంభిస్తామంటూ చెప్పడం జరిగిందని తెలిపారు ఈ విషయమై జయ నాగేశ్వర్ రెడ్డి సీఎం చంద్రబాబు నాయుడును, రవాణా శాఖకు పదేపదే గుర్తు చేసి ఎట్టకేలకు పంద్రాగస్టు రోజున మహిళలకు ఉచిత బస్సు ప్రారంభాన్ని చేయడానికి సిద్ధం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక డిపో మేనేజర్ వారిచ్చిన సూచనలు ప్రకారం డ్రైవర్ కండక్టర్లకు ఏ విధంగా ఈ పోస్ట్ మిషన్ ను ఆపరేట్ చేయాలో స్వయంగా సిస్టం సూపర్వైజర్ తోను, నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, ఈ యు కార్యదర్శి ఎం ఎస్ వసూలు, డ్రైవర్ సామేలు, కండక్టర్ బజారప్ప లతో ఎలా ఆపరేట్ చేసి టికెట్ను ఇవ్వాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం ఆగస్టు 4,5,6 తేదీలలో జరుగుతుందని, తదుపరి ప్రభుత్వం నుంచి ఏ విధమైన ఇన్స్ట్రక్షన్స్ వస్తే అలా నడుచుకోవాలని మహిళలకు ఇబ్బంది కలగకుండా బస్సుల సంఖ్యను కూడా పెంచుతున్నామని డిపో మేనేజర్ తెలిపారు.ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి బస్టాండ్ అభివృద్ధికి, డిపోకు కొత్త బస్సులు రావడానికి, మరికొన్ని పల్లె వెలుగు బస్సులు తెప్పించుటకు కృషి చేశారని అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.

## పాము కమలమ్మ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

హైదరాబాద్ పెన్ పవర్:





మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాము సత్యనారాయణ తల్లి పాము కములమ్మ అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి నివాసానికి వెళ్లి వారి భౌతిక దేహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు ఈదురఐలయ్య పాలకుర్తి గుడి మాజీ చైర్మన్ రామచంద్ర శర్మ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ మండల టిఆర్ఎస్ నాయకులు శ్రీరామ్ సుధీర్ రఘు గ్రామ పార్టీ అధ్యక్షుడు పూలకొండ కృష్ణమూర్తి మాజీ ఉపసర్పంచ్, కోట అశోక్ టిఆర్ఎస్ నాయకులు బెల్లం సోమనసయ్య గద్దల కొమరయ్య మహంకాళి దయాకర్ చిలుక బిక్షపతి జాటో పోల్ సింగ్ స్థానిక నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## శిక్షాణాం సంస్థ ద్వారా ఉచిత బ్యాగులు మరియు స్టేషనరీ సామాగ్రి పంపిణీ




హైదరాబాద్ పెన్ పవర్:

చౌటకూర్ మండల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరికీ శిక్షాణా%శీ% సంస్థ ద్వారా ఉచిత బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి పంపిణీ చేసారు. తేదీ 02 ఆగస్టు నాడు చౌటకూర్ మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలతో పాటు పుల్కల్ మండలంలోని ఇసోజిపేట, బస్వాపూర్, ముద్దయిపేట్ ప్రాథమిక పాఠశాలకు ఉచిత బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి పంపిణీ చేసారు. పుల్కల్ , చౌటుకుర్ మండలాల్లోని అన్ని ప్రాథమిక పాఠశాలలో గత 15 సంవత్సరాల నుంచి స్టేషనరీ, నోట్ బుక్స్ పిల్లలకు అవసరమైన సామాగ్రిని అందజేస్తున్నామని శిక్షాణా%శీ% సంస్థ నిర్వాహకులు సాఫ్ట్వేర్ ఎంప్లాయిస్ మల్లికార్జున్, ప్రవీణ్ తెలియజేయడం జరిగింది. సంస్థకు తమ వంతు సహాయంగా ఉపాధ్యాయుడు సుభాష్ బాబు అండ్ మిత్రబృందం 40 వేల రూపాయల చెక్కును శిక్షాణా%శీ% సంస్థకు అందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శిక్షణామ సంస్థ నిర్వాహకులు మల్లికార్జున్, ప్రవీణ్, శశాంక్ వీరితో సుభాష్ బాబు, శశిధర్ , శ్రీకాంత్ గౌడ్, గోపికృష్ణ, ఫరూక్ అలీ తో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కరపత్రాన్ని ఆవిష్కరించిన డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి



హైదరాబాద్ పెన్ పవర్:

గూడూరు మండలంలో జడ్ పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ గూడూర్ డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ చందా ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై దశల వారి పోరాట కార్యక్రమం కరపత్రాన్ని విడుదల చేశారు
ఈ కార్యక్రమని ఉద్దేశించి యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి దనసరి రమేష్ మాట్లాడుతూ ఏకీకృత సర్వీసును రూపొందించి డిప్యూటీడిఇఓ ఎంఈఓ వంటి పోస్టులను శాశ్వత పద్ధతిలో నియమకాలు చేపట్టాలని అన్నారు డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఆగస్టు 5న మరియు హైదరాబాదులో ఆగస్టు 23న రాష్ట్రస్థాయి మహాధర్నాకు ఉపాధ్యాయులందరూ రావాలని ఉపాధ్యాయులకు రావాల్సిన డియేలు పిఆర్సి జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లలో స్కూల్ అసిస్టెంట్లకు 40% వాటాను పునరుద్ధరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో టిపి టిఎఫ్ గూడూరు మండల ప్రెసిడెంట్ ఆదినారాయణ ఏటి ఏ గూడూరు మండల ప్రెసిడెంట్ ఎం వెంకన్న ఏటీఎఫ్ గూడూరు మండల ప్రెసిడెంట్ టి వెంకటేశ్వర రావు టి డబ్ల్యూటియు గూడూర్ మండలం ప్రెసిడెంట్ పి శ్రీనివాస్ వివిధ సంఘాల సీనియర్ సభ్యులు పి హరిశంకర్ రమణ సదాశివ సురేందర్ ప్రమీల సంధ్యారాణి యాకలక్ష్మి పాల్గొన్నారు

# విద్యార్థుల , విద్యార్థి సంఘాల హక్కుల హక్కులను..

**కాలరాసే ఉత్తర్వులను రద్దు చేయాలి.... ఎస్ఎఫ్ఐ**

హైదరాబాద్ పెన్ పవర్:

విద్యార్థుల హక్కులను హరించెలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు ,ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. సోమవారం పట్టణంలో సోమప్ప సర్కిల్ నందు ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు రాము అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించి, ఉత్తర్వుల కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు రాము మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థులహక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వ నాయకులవేనని శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం ఈ పాఠశాలల ఫీజుల దోపిడీని పుస్తకాలను అధిక ధరలు అమ్మకోవడానికీ, విద్యను వ్యాపారం చేసుకోవడానికి వారి మేలుకోసమే ఉత్తర్వులని జారీ చేయడం జరిగింది అన్నారు..విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు.ఈ




నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలను అణచివేయడమే లక్ష్యంగా ఉన్న ఈ ఉత్తర్వులు ఆమోదయోగ్యమయ్యే ప్రకారం లేవని. అన్ని ప్రజాస్వామ్యవాద శక్తులు ఈ దుర్ణీతికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్, వినోద్, వెంకీ, అభిరామ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 59 జి.ఓ కు పాతర, అవినీతి అధికారుల జాతర!

- శాఖల "అసమన్వయం" ప్రభుత్వ ఆస్తికి గొడ్డలిపెట్టు!
- భౌతికంగా లేని నిర్మాణాలను పత్రాల పై సృష్టి!
- పత్రాల పై వున్న విషయాలను అధికారికంగా ధ్రువీకరణ!
- చివరి ఘట్టం.. భౌతికనిర్మాణాలే !!!




హైదరాబాద్ పెన్ పవర్:

59 జి.ఓ కు పాతర, అవినీతి అధికారుల జాతరలాగా అవినీతి అధికారులు తమ స్వార్థం కోసం చట్టాలను, నియమాలను పక్కన పెట్టి, ప్రభుత్వ, ప్రజల సొమ్మును దోచుకోవడం, ఒక ఉత్సవంలా జరుపుకోవడం షరామామూలే అన్నట్టు కొనసాగుతుందని పిర్యాదుదారుడు ఆవేదన వ్యక్తం చేసాడు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణం 'సంగారెడ్డి ఎంపిడిఓ కార్యాలయానికి ఎదురుగ బైపాస్ రోడ్ మార్గంలో 59 జి.ఓ లో భూమి క్రమ బద్ధికరణ కు ఇండ్లు లేకున్నా ఉన్నట్లు అధికారులు మోసపురితంగా చూపిస్తున్నారు. మోసపురితంగా పొందిన ఇంటి నెంబర్ల రషీదు పుస్తకాలు, ఆస్థి పన్ను పుస్తకాలు, రిజిస్టర్ల పుస్తకాలు సమీక్షించకుండానే విచారణలు చేపడుతున్నారు. 'అర్ధసత్యాలతో' నివేదికలు తయారు చేసి సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ను సైతం 'సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్, సంగారెడ్డి తహసీల్దార్ లు' మోసం చేస్తున్నారు, తద్వారా ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చుతున్నారు. ఇట్టి అక్రమ నిర్మాణల పై అదనపు కలెక్టర్ లేదా డిఆర్ఓ చేత క్షేత్ర స్థాయి విచారణ నివేదిక కోరాలని ఫిర్యాదు దారు ఎం శ్రీధర్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి పట్టణం ఎంపీ డి ఓ కార్యాలయం ఎదురుగ బై పాస్ రోడ్డుకు అనుకోని ఉన్న ప్రభుత్వ సర్వే నెంబర్ 374 లో శాఖల "అసమన్వయం" అనే అంశాన్ని అవకాశంగా తీసుకోనున్న అక్రమార్కులు మోస పురితంగా భౌతికంగా లేని ఇండ్లను 'ఉన్నట్లు సృష్టించి వాటికొరకై అక్రమ మార్గంలో ఇంటి నంబర్లను పొందినారు. తద్వారా 59 జి.ఓ కింద నిబంధనలకు విరుద్ధంగా క్రమబాద్దికరణ చేసుకొని వాటి పై మున్సిపల్ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి మోసపురితంగా అనుమతులు పొందినారు. ఈ విధంగా అక్రమ నిర్మాణం చేస్తున్న వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తేది 09-06-2025 నాడు సామాజిక కార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు. ఇంటి నంబర్ల సంబంధిత వాటి రషీదుబుక్కులు? రిజిస్టర్ లు? క్షేత్ర స్థాయిలో భూమి సర్వే నెంబర్లు హద్దు బందులు? నిర్మాణం చేస్తున్న ఇండ్లు కల్వకుంట సర్వే నెంబర్లవా? సంగారెడ్డి సర్వే నెంబర్లవా? కనీస విషయాలను విచారణ చెయకుండా%ి%? పత్రాల పై విషయాలను అధికారికంగా ధ్రువీకరణ చేస్తూ జిల్లా కలెక్టర్ ను మోసం చేస్తున్నారు. ఇటీవల కేవలం నామ మాత్రం బ్రీఫ్ రిపోర్ట్ పేరుతో 'మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి %వాతీ చీశీ. +% 2/0611/2025, తేది: 01-07-2025 నాడు జిల్లా కలెక్టర్ కు కు అసంపూర్ణ అర్ధసత్య నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారుడు ఎం శ్రీధర్, సామాజిక కార్యకర్త మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి పరిశీలన చేయకుండా మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ కి ఇచ్చిన నివేదిక పట్ల అభ్యంతరాలు ఉన్నాయని, జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దారుడు ఇచ్చిన వినతిపత్రం లో పేర్కొన్న అంశాలను వాటిని విచారణ చేయకుండా అసంపూర్తిగా ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ నివేదిక ఆక్రమణ దారులకు అనుకూలంగా ఉన్నట్టు స్పష్టంగా తెలుస్తుంది ఆవేదన వ్యక్తం చేసాడు. వినతిపత్రం లో పేర్కొన్న అంశాలు ల పై సమగ్ర విచారణ చేయడానికి అదనపు కలెక్టర్ లేదా జిల్లా రెవిన్యూ అధికారి చేత సమగ్ర క్షేత్ర స్థాయి విచారణ నివేదిక కోరి బాధ్యుల పై కఠిన చర్య తిసుకొని విలువైన ప్రభుత్వ భూముల్లో 'చివరి ఘట్టం.. భౌతికనిర్మాణాలే' అనే చందంగా కొనసాగుతున్నఅక్రమాలకు అక్రమ నిర్మాణలు తొలగించి, ప్రభుత్వ భూమి ని ప్రైవేట్ వ్యక్తుల నుండి స్వాధీనం చేసుకొని, ప్రభుత్వ సామాజిక అవసరాలకు అట్టి భూమిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో భూ నిర్వాసిత రైతులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం..

- రైతులకు న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి హామీ...
- భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తాం..
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ హెచ్చరిక..



హైదరాబాద్ పెన్ పవర్:

ఏలూరు సిటీ ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణం జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే కు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, అండర్ పాస్ బ్రిడ్జిలు, ఉచిత బోర్లు వంటి రైతులు,ప్రజల సమస్యలు పరిష్కరించాలని, భూములు కోల్పోతున్న రైతులకు ఆర్బిటేషన్ల ద్వారా ప్రైవేట్ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని,2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసత పోరాట కమిటీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల చలో కలెక్టరేట్ ధర్నా నిర్వహించారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ముందు కదం తొక్కారు. రైతులు కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించుగా పోలీసులు అడ్డుకున్నారు. కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. రైతుల పట్ల చిన్నచూపు తగదంటూ పోలీసులపై మండిపడ్డారు.

ఈ ధర్నాను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణం చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే లో రైతులు పచ్చటి సారవంతమైన భూములను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సేకరణలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రైవేట్ మార్కెట్ విలువకు రైతుకు ఇచ్చిన పరిహారానికి సంబంధం లేదన్నారు. గతంలో ఆర్బిటేషన్ల ద్వారా తగు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం పరిహారం పెంచలేదన్నారు. హైవే నిర్మాణం పూర్తి కావస్తున్నదని, జిల్లాలో చింతలపూడి, టీ నర్సాపురం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాలు, తూర్పుగోదావరి జిల్లాలో గోపాలపురం,దేవరపల్లి మండలాల గుండా దాదాపు 31 గ్రామాలు మీదుగా హైవే నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ లేదని చెప్పడం అన్యాయమన్నారు. రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద చెట్లు పెంచుతారని, వాటి బాగోగులకు అటు ఇటు మట్టి రోడ్డు ఉంటుందని, దాన్ని గ్రావెల్ రోడ్డు గా మార్చి రైతులకు ఉపయోగకరంగా తీసుకువస్తామని గతంలో హామీ అమలు కాలేదని చెప్పారు. అయితే ప్రస్తుతం మట్టి రోడ్డు కూడా రైతులకు అందుబాటులో లేదన్నారు. సర్వీస్ రోడ్ల ప్రొవిజన్ కల్పించకపోవడంతో చాలాచోట్ల రైతుల తమ పొలాలకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయన్నారు. పుంత రోడ్లు చాలా చోట్ల క్లోజ్ అయ్యాయన్నారు. కొన్ని గ్రామాల ప్రజలకు గ్రామాల మధ్య రహదారులు మూసుకుపోయాయని వివరించారు. దీని వలన రైతులు, గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అన్ని గ్రామాలకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఆర్బిట్రేషన్ల ద్వారా భూములు కోల్పోతున్న రైతులకు ప్రైవేట్ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం పెంచి న్యాయం చేయాలని, భూసేకరణ వలన రైతులే కాకుండా కౌలు రైతులు, కూలీలు, చేతివృత్తిదారులు కూడా నష్టపోతున్నారని,2013 భూ సేకరణ చట్ట ప్రకారం వీరికి న్యాయం చేయాలని కోరారు. ఆర్బిరిటేషన్ల ద్వారా భూములు కోల్పోతున్న రైతులకు తగిలి పరిహారం అందించి ఆదుకోవాలని లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు దేవరపల్లి సత్యనారాయణ, వామిశెట్టి హరిబాబు,కె. నాగేశ్వరరావు, శీలం రామచంద్రరావు, కొట్టు కనక నరసింహారావు, వందనపు సాయిబాబా, గోలి నర్సిరెడ్డి, కంచర్ల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ 2022లో మన జిల్లా కలెక్టరేట్ లో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో సమావేశం జరిపి అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. తగినంత ఎత్తులో అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం, ఉచిత బోర్లు, విద్యుత్తు లైన్లు, ఉద్యాన వ్యాపార పంటలు కోల్పోయిన వారికి తగిన పరిహారం వంటి అనేక హామీలు ఇచ్చారని ఇచ్చిన హామీలు నెరవేరలేదన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులకు మరియు హైవే నిర్మాణం వలన వస్తున్న సర్వీస్ రోడ్లు, అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం వంటి సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ భూ నిర్వాసిత రైతుల ఆందోళనకు సంఘీభావం ప్రకటించారు.

జిల్లా కలెక్టర్ వినతిపత్రం.. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ రైతులతో చర్చలు

ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి సమస్యలతో కూడా వినతిపత్రం అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించి సమస్యలపై రైతులతో చర్చించారు. గ్రామాల వారీగా సమావేశాలు జరిపి భూ నిర్వాసిత రైతుల సమస్యలు అధ్యయనం చేసి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు గోలి సత్తిరెడ్డి, మందలపు నాగలింగం, కేవీవీ సత్యనారాయణ, ఐ. ప్రదీప్ రాజు, అందుగుల మోహన రావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోన శ్రీనివాసరావు, బొడ్డు రాంబాబు, లావేటి సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్స్

. గ్రీన్ ఫీల్డ్ హైవే కు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించేలా తమరి ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలి. అన్ని గ్రామాలకు, రైతుల వెళ్లే అన్ని పుంత రోడ్లకు సర్వీసు రోడ్లు నిర్మాణం చేయాలి. వరికోత మిషన్లు వంటివి వెళ్లేలా తగినంత ఎత్తు, వెడల్పులతో అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం చేయాలి.

. భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి. పట్టిసీమ ఎత్తిపోతల పథకం తరహాలో రైతులకు పరిహారం అందించాలి.

. తక్కువ పరిహారం నిర్ణయిస్తూ ఇచ్చిన అవార్డును తిరస్కరిస్తూ రైతులు దాఖలు చేసిన ఆర్బిట్రేషన్ పిటీషన్లు విచారణ పూర్తిచేసి పరిహారం పెంచి ఇవ్వాలి.

వ్యవసాయ బోర్లు కోల్పోయిన రైతులకు ఉచితంగా బోర్లు వేయాలి. రైతులు కోరిన మేరకు విద్యుత్ లైన్లు మార్చాలి. ఆయిల్ పామ్, కొబ్బరి, టేకు, జామ తదితర ఉద్యాన, వ్యాపార పంటలకు తగిన పరిహారం నిర్ణయించి ఇవ్వాలి.

గ్రామ సభలు నిర్వహించి భూనిర్వాసిత రైతుల సమస్యలను, ఆయా గ్రామాల ప్రజల సమస్యలను పూర్తిగా పరిష్కరించాలి.

# సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం..!

- మోసానికి బ్రాండ్ అంబాసిడర్ నారా చంద్రబాబు - వైసీపీ నాయకులు హితవు
- ఎన్నికల ప్రచారంలో సూపర్ సిక్స్ అంటూ, అధికారంలోకి వచ్చాక ఆ సిక్స్ కు ఎగనాగం పెట్టిన చంద్రబాబు అండ్ కో....!
- వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డిలు - గడప గడపకు వెల్లడి.



హైదరాబాద్ పెన్ పవర్:

ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి యువనేత శ్రీ వై ప్రదీప్ రెడ్డి అదేశాల మేరకు పెద్దకడబురు మండల పరిధిలోని తారపురం రంగాపురం, చిన్నకడబురు గ్రామాలలో మండల వైసీపీ నేతల ఆధ్వర్యంలో సోమవారం బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ అనే కార్యక్రమంను నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంలో భాగంగా మండల వైసీపీ నేతలు గడప గడప కు తిరిగి ఎన్నికలకు ముందు కూటమి నాయకులు సూపర్ సిక్స్ అంటూ మ్యానిఫెస్టోను ప్రజలకు చూపించి, మాయ మాటలతో అదికారంలోకి వచ్చి, ప్రజలను అతి దారుణంగా మోసం చేసి పథకాలను ఎగనామం పెట్టడం జరిగిందని అన్నారు. సోమవారం ఉదయం తారాపురం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో ( బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ ) అనే కరపత్రంతో ప్రతి గడప గడపకు వెళ్ళి కూటమి ప్రభుత్వం చెప్పిన హామీల పిడిఎఫ్ కలిగిన క్యూర్ కార్డును స్కాన్ చేసి, మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలను ప్రజలకు గుర్తుచేశారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేసింది ఎమిలేదని, ప్రజలకు తెలియజేస్తూ, కూటమి చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు ఉన్న వ్యత్యాసంను వివరించారు... ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, పెద్దకడబురు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి , బూత్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు రవిచంద్రరెడ్డి, జడ్పీటీసీ జాము రాజేశ్వరి, జాము ముకయ్య, యువజన విభాగం తాలుకా అధ్యక్షులు నరవ రాజశేఖర్ రెడ్డి, దొడ్డిమేకల గజేంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ విజయేంద్ర రెడ్డి, శివరామి రెడ్డి , రాష్ట్ర యువజన సభ్యులు రఘురామ్, పూజారి ఈరన్న, వాలంటీర్ విభాగం తాలుకా అధ్యక్షులు జాము వీరేష్, బ్రహ్మయ్య ఆచారి , మరియు వైసీపీ నాయకులు వాల్మీకి శాంతి మూర్తి , మొట్రూ దస్తగిరి , మొట్రూ ఈరన్న, తలారి బాబు, ముని, ముక్కరన్న , ఆర్లప్ప, ప్రసాద్, విద్యార్థి విభాగం తాలుకా అధ్యక్షులు దయ్యాల మహబూబ్, మరియు వివిధ అనుబంధ విబాగాల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు , ఎంపీటీసీ లు , వివిధ గ్రామాల వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరలు పాల్గొన్నారు...

# అంగన్వాడీ వర్కర్ల సెల్ ఫోన్ యాప్ ల బారాలను నిరసిస్తూ సెల్ ఫోన్లు అప్పగింత

హైదరాబాద్ పెన్ పవర్:



4:అంగన్వాడీ వర్కర్లకు సెల్ఫోన్ సెల్ఫోన్ యాపుల పారాలను సెల్ ఫోన్ నందు యాపుల భారాలను వెంటనే తగ్గించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఎమ్మిగనూరు తాలూకా నాయకులు గోవర్ధనమ్మ శైలజ నాగలక్ష్మి నీరజ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గోవిందు రాముడు డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీ వర్కర్లకు

నాణ్యతలేని సెల్ఫోన్లో ఇబ్బంది పడటాన్ని నివసిస్తూ ఐసీడీఎస్ అధికారులకు సెల్ ఫోన్లు అప్పగించారు. సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పిలుపుమేరకు ఎమ్మిగనూరు ప్రాజెక్టు పరిధిలో నాణ్యతలేని టు జి సెల్ ఫోన్లు అధికారులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి టు జి సెల్ ఫోన్ల వల్ల వర్కర్లు పోషణ్ ట్రాకర్ బాల సంజీవిని యాపులు సరిగా రాక అనేకమంది వర్కర్లు అనారోగ్యానికి పాలయ్యారని ఆవేదన వ్యక్తపరిచారు ఓటిపి రావాలని ఫోటోలు రావాలని గర్భవతులు బాలింతలు 05 ఇయర్స్ సమాచారం రావాలని ఐసిఐసి అధికారులు ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి పాలకులకు అధికారులకు శిశు సంక్షేమ శాఖ మంత్రి గారికి తెలిపిన ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తుపరిచారు గత్యంతరం లేక సెల్ ఫోన్లు పనిచేయనంతన ఐసిడిఎస్ అధికారులకు ముకుమ్మడిగా సెల్ఫోన్లో వాపాస్ ఇవ్వడం జరిగింది నేటి నుండి నాలుగు ఎనిమిది 25 పోషన్ ట్రాకర్ బాల సంజీవిని యాపులను రద్దు చేస్తామని ఐసిడిఎస్ అధికారులకు తెలిపారు తక్షణమే అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ప్రధాన సమస్యలైనా కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఐదు లక్షల రూపాయలు గ్రాచివుట్ ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని 62 సంవత్సరాల సర్వీసు చేయాలని తదితర డిమాండ్లతో వర్కర్లు ప్రభుత్వానికి తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్టర్లు లీడర్స్ గ్రేస్ అమ్మ మేరీ శారద వరలక్ష్మి అరుణమ్మ లక్ష్మీదేవి భాగ్యమ్మ సునీత చిట్టెమ్మ కుసుమ కుమారి గాయత్రి హేమలత శంషు యు ఏం నాగలక్ష్మి మున్ని సునందమ్మ బండలత రాధా సావిత్రి తదితరులు పాల్గొన్నారు

## "కొయ్యూరు" లో గ్యాస్ గోడౌన్ నిర్మించండి...!

- పౌర సరఫరా శాఖ మంత్రి కి కొయ్యూరు జనసేన పార్టీ నాయకులు అభ్యర్థన...!



**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 4 :** కొయ్యూరులో గ్యాస్ గోడౌన్ నిర్మించి మండల వాసులకు గ్యాస్ సౌకర్యం కల్పించాలనిపౌర సరఫరా శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ కు కొయ్యూరు మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు గూడెం లక్ష్మణ్ అభ్యర్థించారు. పాడేరు పర్యటనలో భాగంగ సోమవారం కొయ్యూరు మండల జనసేన పార్టీ తరపు నుండి కొయ్యూరు మండల ప్రెసిడెంట్ గూడెం లక్ష్మారావు గ్యాస్ గోడౌన్ కోసం వినతినిచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి మండల సమస్యలు వివరిస్తూ... కొయ్యూరు మండలం 33 పంచాయతీలు గల అతిపెద్ద మండలంలో గ్యాస్ గోడౌన్ లేనందున చింతపల్లి నుండి గ్యాస్ ఏజెన్సీ ద్వారా కొయ్యూరు రావడానికి ఇంచుమించు 60 కిలోమీటర్లు దూరం ఉండడం వల్ల సుధీర ప్రాంతాన్ని వస్తున్నామని అదనంగా వంద రూపాయలు వసూలు చేస్తా ఉన్నారు.పౌరసరఫరా సరుకులు కోసం కాకరపాడులో నిర్మించిన 25 లక్షల బిల్డింగు నిరుపయోగంగా ఉండడం వల్ల, అక్కడ గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేసినట్లయితే 33 పంచాయతీల్లో ఉన్నటువంటి కొయ్యూరు మండల ప్రజలు ఏ ఇబ్బందులు గురవకుండా, ఏ అదనపు చార్జీలు లేకుండా గ్యాస్ సరఫరా సులువుగా అవుతుందని తెలియజేశారు.

ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన పౌరసరపర శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మోహన్ తప్పకుండా చర్యలు తీసుకొని కొయ్యూరు మండలంలో గ్యాస్ గోడౌన్ ఏర్పాటుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చినట్లు లక్ష్మణ్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల ప్రధాన కార్యదర్శి శేషుబాబు ఉపాధ్యక్షులు పొట్టిక రాంప్రసాద్ , వీర మహిళా సిగ్గే సాయి భావన జయంతి, బకులూరు పంచాయతీ జనసేన ప్రెసిడెంట్ కూడా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జీ.కోడూరు రాళ్ల క్వారీ రద్దుకై దళిత రైతులు నిరాహార దిక్షలు

- 13వ రోజు మోకాళ్లపై నిరసన



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగష్ట్ 04) :**మాకవరపాలెం మండలం జి.కోడూరు రాళ్ళక్వారీ రద్దు చేయాలని 13రోజులుగా నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద దళిత రైతులు నిరాహార దీక్ష చేస్తున్నా అధికారులు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు పట్టించుకోలేదనే ఆవేదనతో సోమవారం దీక్ష శిభిరం వద్ద మోకాళ్ళపై నిలబడి ధర్నా చేశారు. ఈ సందర్బంగా ఆలిండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బహుజన బొట్టా నాగరాజు మాట్లాడుతూ అధికారులకి దళితులన్నా, దళితులు భూములన్నా మరియు దళితులు ప్రాణాలన్నా లెక్కలేదని, మైనింగ్ మాఫియాను కాపాడటమే కోసమే పనిచేస్తున్నారని, ప్రజల సొమ్మును వేలల్లో జీతాలు తీసుకొని ఇలా చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అలాగే స్పీకర్ అయ్యన్నపాత్రుడు 13 రోజుల నుంచి నర్సీపట్నం హెడ్ క్వార్టర్లో నిరాహార దీక్ష చేస్తున్న పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని, ఇదే దారిన వస్తున్నారు వెళ్తున్నారు కానీ, కనీసం దళిత రైతులు చేస్తున్న దిక్షా శిభిరం వద్దకు వచ్చి, ఎందుకు చేస్తున్నారని అడగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నియోజవర్గం చివర చెక్కు పోస్ట్ పెట్టి హడావుడి చేస్తున్నారు. దానివల్ల ఈ నియోజకవర్గ ప్రజలకి ఒకరికి అయినా ఉపయోగం ఉందా అని ప్రశ్నించారు. అదే జి.కోడూరులో రాళ్ల క్వారీ ఆపితే సుమారు 50 కుటుంబాలు బాగుపడతాయి. అంటే ఈ దళితులన్నా, పేదలన్నా ఈ స్పీకర్ అయ్యన్నకు ఎంత అభిమానమో, ఎంత ప్రేమ ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు. దళిత, పేదల ఓట్లు కావాలి కానీ వారి సమస్యలు కానీ, బీసీ రైతులు సమస్యలు కానీ మీకు అవసరం లేదా? మీకు ఎన్నికల సమయంలో ఓట్లు కావాలి, కానీ ఇప్పుడు మాత్రం మైనింగ్ చేస్తున్నా వాళ్ళకి కాపాడ్డానికి ఉన్నారా అని ప్రశ్నించారు. అలాగే జి.కోడూరు క్వారీ రద్దుకు దిక్ష చేస్తున్న దళిత రైతులకు మద్దతుగా ఐద్వా నాయకురాలు ఎల్ గౌరీ, సూర్య ప్రభ మద్దతు తెలియజేశారు. మరియు ఆదివాసి హక్కుల సంఘం నాయకులు జనార్ధన్ మద్దతు తెలుపుతూ, క్వారీ రద్దు చేసే వరకు వదిలేదే లేదని, ఇక్కడ ఆర్డీవోని గాని, అయ్యన్నను గాని ఎట్టి పరిస్థితుల్లో విడిచి పెట్టడం జరగదని, భవిష్యత్తులో ఈ రైతులతో కలిసి మేమందరం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మట్ల చంటి, సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, బాధిత రైతుల నాయకులు అప్పారావు, లోవరాజు, కళ్యాణం, పెంటయ్య, మారిసు, నాగభూషణం పెద్ద సంఖ్యలో మహిళలు, పిల్లలు, వృద్దులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పనకు మేయర్ వినతి



**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 04:**పారిశ్రామిక ప్రాంతం ఆటోనగర్ నుండి షీలానగర్ హైవే వరకు రోడ్డు నిర్మాణం కోసం 2 కోట్లు నిధులు కేటాయించామని విశాఖపట్నం మేయర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ రోడ్డు గుండా నిత్యం ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. విపరీతమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ రోడ్డును పూర్తిగా వెడల్పు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కోరుతున్నామని, రాబోయే కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించాలని మేయర్ పీలా శ్రీనివాస్ ని కెజిఆర్ కోరారు.

# బాబు మోసాన్ని విప్పి చెప్పే సమయం వచ్చేసింది





- జీకే వీధిలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం
- ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" మండల స్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాడేరు శాసన సభ్యులు, జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ముఖ్యోపన్యాసం చేశారు. కార్యక్రమానికి ముందుగా మండల కేంద్రంలో గల మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ మోసపు వాగ్దానాలుగా మారాయి. సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చి, అదనంగా 140 పైగా హామీలు చేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రజలకు ఎలాంటి లాభం కలిగించలేదు," అని పేర్కొన్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ గడపకు వెళ్లి తెలియజేయాలని నాయకులను ఆయన కోరారు. ప్రజల ఆశీర్వాదంతో తిరిగి జగనన్న ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. జగనన్న ప్రజల్లోకి ఎక్కడ వెళ్ళినా లక్షలాది మంది అనుసరిస్తున్న పరిస్థితి చూసి కూటమి ప్రభుత్వం భయంతో వైఎస్సార్సీపీ నాయకులపై దాడులు, తప్పుడు కేసులు నమోదు చేస్తోందని ఆరోపించారు.వైఎస్సార్సీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, వైస్ ఎంపీపీ లోతా దేవుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్ కొర్ర సుభద్ర, ఎంపీటీసీ కొర్ర రాజులమ్మ, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, కొయ్యూరు మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు, సర్పంచుల పోరం అధ్యక్షుడు కుందేరి రామకృష్ణ, మాజీ జడ్పీటీసీ మచ్చేల మత్యరాజు, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు వసుపరి తిమోతి, రైతు విభాగం అధ్యక్షుడు కంకిపాటి రామారావు, మండల ఉపాధ్యక్షులు వంతాల అరుణ్ కుమార్, రీమల బాలకృష్ణ, కార్యదర్శులు వంతాల చంటిబాబు, సీనియర్ నాయకులు జోగిరాజు, వనపల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ఎస్. జి. టాక్స్ తెలుగు మీడియా యూట్యూబ్ ఛానల్ ప్రారంభోత్సం.

రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన మాజీ మంత్రి మాడుగుల ఎమ్మెల్యే బండారు.





**పరవాడ(పెన్ పవర్) ఆగస్టు 4:** జగనన్న కాలనీలో ఎస్.జి. టాక్స్ తెలుగు మీడియా యూట్యూబ్ ఛానల్ ప్రారంభోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. మాజీ మంత్రి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి యూట్యూబ్ ఛానల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు బండారును వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకులు సీఈవో చైర్మన్ పైల శ్రీను, మేనేజింగ్ డైరెక్టర్ బండారు సోమనాయుడు బండారుకు పుష్పగుచ్చం అందజేసి, సాలువ కప్పి సత్కరించారు. అనంతరం ఇంటర్వ్యూ క్యాబిన్లో బండారుతో ఛానల్ సీఈఓ శ్రీను కొంతసేపు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ పరవాడ ప్రాంతంలో స్థానికంగా యూట్యూబ్ ఛానల్ స్టూడియోను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో యూట్యూబ్ ఛానల్ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజా ధారణ పొందాలని, సరికొత్త ఆలోచనలతో ఎపిసోడ్లు ప్రసారం చేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధి గా ఉంటూ మంచి విషయాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. నూతనంగా ఛానల్ ప్రారంభించిన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండారుతో పాటు పరవాడ మండలం జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల ప్రసాదు, జడ్పిటిసి పైల సన్యాసిరాజు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మాజీ మండల అధ్యక్షులు పైల జగన్నాథరావు, తానం టిడిపి సీనియర్ నాయకులు కన్నూరు వెంకటరమణ, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్లా కనకారావు, ఉమ్మడి రూరల్ విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగుడి రామ గోవిందరావు రావు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, బిజెపి నాయకులు కుంద్రపు సోము నాయుడు, వెన్నెల పాలెం పి బోనంగి వెన్నెల నరసింహారావు, రాము, టీడీపి గ్రామ అధ్యక్షులు భోజంకి నాయుడు, గొంప మారునాయుడు, అభి, వైసిపి నాయకులు భూపతి సన్యాసిరావు, పైల నవత అప్పలనాయుడు తదితరులు పాల్గున్నారు.





# రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు :పల్లా



**గాజువాక : పెన్ పవర్ , ఆగస్టు 04:**జీవీఎంసీ 76 వార్డు గోపాల రెడ్డి నగర్ వద్ద డ్రైనేజీ నిర్మాణం కొరకు సుమారు రూ. 2 కోట్లు తో అభివృద్ధి పనులు కు శంకు స్థాపన కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొని శంకు స్థాపన చేశారు. వార్డు కార్పొరేటర్ గంథం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని వార్డుల లో ఉన్న ప్రధాన గెడ్డలు అన్ని రిటర్నింగ్ వాల్ తో నిర్మాణ పనులు చేపడుతున్నామని అన్నారు. వీటి వలన వర్షా కాలంలో ముంపు సమస్య తప్పుతుందని డ్రైనేజీ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని అన్నారు. కార్పొరేటర్ గంథం శ్రీనివాసరావు మాట్లాడుతూ వార్డులో చాలా వరకు అన్ని లోతట్టు ప్రాంతాలు అని ఈ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేయడం వలన ముంపు ప్రాంతాలు అన్నిటికీ చాలా వరకు మేలు జరుగుతుందని అన్నారు. కార్య క్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి, వార్డు అధ్యక్షుడు జిత్తుక రాజు, సెక్రటరీ కూన వెంకట్రావు, జీలకర రమణ, నాగ రాజు, గెడ్డం, రమణ, సురేష్, కె.నాగు, రాము నాయుడు, శివ, సోములు, కుమార్, మూర్తి, కృష్ణ, మురళి, లక్ష్మీ కూటమి నాయకులు కార్య కర్తలు మహిళలు యువకులు తది తరులు పాల్గొన్నారు.

## సంకడ పంచాయతీ సమస్యలపై మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతి

సంకాడ పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు ఊలం ఈశ్వరరావు



**గూడెం కొత్తవీధి,ఆగస్టు 4:** గూడెం కొత్తవీధి మండలంలోని సంకాడ పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనసేన పార్టీ తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం పాడేరు ప్రాంతంలో జరిగిన "స్పందన" కార్యక్రమంలో ఈ వినతిపత్రాన్ని అందించినట్టు జనసేన పంచాయతీ అధ్యక్షుడు ఊలం ఈశ్వర్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంకాడ కొత్తూరు నుండి గోవాడ వరకు, వసువాడ నుండి బచ్చులగొంది వరకు ఉన్న రహదారులు పూర్తి కాకపోవడంతో గిరిజనులు తీవ్ర రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంచాయతీలో మినీ డిపో ఏర్పాటు చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు వితంతు పింఛన్లు అందించాలనీ కోరారు.ఇంకా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గతంలో చేపట్టిన పనులకు సంబంధించి కొంతమంది లబ్ధిదారులకు బిల్లులు ఇప్పటికీ అందలేదని, దీనిపై చర్యలు తీసుకోవాలని మంత్రిని వినతిలో కోరినట్టు ఈశ్వర్ రావు వివరించారు.

## పండ్ల మొక్కలతో అధిక లాభాలు సాధ్యం...!

రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రజా ప్రతినిధులు



**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 4 :** పండ్ల మొక్కలతో అధిక లాభాలు సాధ్యం అవుతాయని మండల ప్రజా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. మండలంలోని డౌనూరు, పంచాయితీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలను కొయ్యూరు మండల ప్రజా ప్రతినిధులు పండ్ల మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ... పండ్ల తోటలతో అధిక లాభాలు సాధించవచ్చునని ఈ పండ్ల మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక లాభాలు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డౌనూరు సర్పంచ్ పొట్టిక భవాని, టిడిపి మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి, కూటమి ప్రభుత్వంలో రైతులకు లబ్ది పొందేలాగా జామ. మామిడి కొబ్బరి. సపోటా. సీత ఫలము మొక్కలను రైతులకు అందించారు. ఈ మొక్కల సంరక్షణకు ఉపాధి హామీ ద్వారా డబ్బులు ఇస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షురాలు గోలి దేవి, సీనియర్ నాయకులు రిమల జగన్, గ్రామస్తులు రైతులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# నీలి తిమింగలాలు.. విస్తుపోయే నిజాలు బయటపెట్టిన శాస్త్రవేత్తలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా కొన్ని విషయాలపై పరిశోధన ఎలా ఉంటుందంటే.. పరిశోధనలో వెలువడే ఆ ఫలితాలు భయభ్రాంతులకు గురిచేస్తూ ఉంటాయి. భవిష్యత్తులో ఏం జరగబోతుందోనని.. అసలేం జరుగుతుందో అని.. అయితే ఇప్పుడు తాజాగా అలాంటి ఒక పరిశోధనే చేశారు శాస్త్రవేత్తలు.. అది కూడా నీలి తిమింగలాల మీద. అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా శాస్త్రవేత్తలు నీలి తిమింగలాల స్వరంలో గణనీయమైన తగ్గుదలను గుర్తించారట.. నేషనల్ జియోగ్రాఫిక్ ప్రకారం.. సముద్రం అడుగుల్లో ఉండే శబ్దాలను రికార్డు చేయడానికి రూపొందించిన కొన్ని ప్రత్యేకమైన మైక్రోఫోన్ లను సముద్రంలోకి పంపారట. అయితే ఈ మైక్రోఫోన్ల ద్వారా బయటపడింది ఏమిటంటే..నీలి తిమింగలాల శబ్దాలలో గణనీయమైన తగ్గుదలను శాస్త్రవేత్తలు గమనించారట. అయితే సముద్రంలోకి పంపించిన ఈ మైక్రోఫోన్లు సముద్ర జీవుల జీవనాన్ని ట్రాక్ చేయడమే కాకుండా వాటి మనుగడ ఎలా ఉంటుందో కూడా తెలియజేస్తాయి. ఈ మైక్రోఫోన్లు మానవ కార్యకలాపాలు, వివిధ జాతులను ఎలా ప్రభావితం చేస్తాయో అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి. నీలి తిమింగలాల శబ్దాలలో గణనీయమైన తగ్గుదల ఏర్పడడానికి కారణం.. తీవ్రమైన సముద్ర ఉష్ణతరంగాలు తిమింగలాల వాతావరణాన్ని దెబ్బతీశాయని,అలాగే సముద్రపు ఆహార వలయంలో గొలుసు ప్రతి చర్యకు కారణమయ్యాయని కనుగొన్నారు. ఈ వేడి తరంగాలు విషపూరితమైన ఆల్గే పుష్పాలకు దారి తీసాయని,ఈ ఆల్గే పుష్పాలు సముద్రపు క్షీరదాలను విషపూరితం చేయడమే కాకుండా క్రిల్ అండ్ ఆంకోవీస్ వంటి కీలక ఆహార వనరులను తుడిచిపెట్టేసాయని కనుగొన్నారు. అంతేకాదు ఇప్పటివరకు నమోదు చేయబడిన సముద్రపు క్షీరదాలలో అత్యంత విస్తృతమైన విష ప్రయోగానికి కారణమైందని కూడా మాంటేరి బే అక్వేరియం రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ జీవ శాస్త్రవేత్త అయినటువంటి జాన్ రాన్ తెలిపారు.. గత దశాబ్దాలతో పోల్చుకుంటే నీలి తిమింగలాల శబ్దాలు దాదాపు 40 శాతం తగ్గాయని ఆయన చెప్పుకొచ్చారు. నీలి తిమింగలాలు ఆకలితో ఉన్నప్పుడు ఆహారాన్ని కనుగొనడం కోసం పాట పాడతాయి. అలా పాడిన సమయంలో ఈ నీలి తిమింగలాల స్వరం చాలా తగ్గిపోయిందని ఆయన తెలిపారు. అయితే పసిఫిక్ మహాసముద్రంలో ఈ సమస్య ది బ్లాబ్ అని పిలవబడే వెచ్చని నీటి ప్రదేశంలో ప్రారంభమైందని తెలియజేశారు. 2013లో ఈ సమస్యను మొదటగా గుర్తించారు. ఆ తర్వాత 2016 నాటికి 2000 మైళ్ల కంటే ఎక్కువ పొడవు ఉన్న ఒక భారీ ప్రాంతంగా ఇది పెరిగిందని, దీనికి కారణం పెరుగుతున్న సముద్ర ఉష్ణోగ్రతలే అంటూ ఆయన తెలియజేశారు. సముద్ర ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల నీలి తిమింగలాలకు ఆహార పదార్థాలు అందడం లేదని,ఈ సముద్ర ఉష్ణ తరంగాలు పర్యావరణ వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని చెప్పారు.

దీని కారణంగా నీలి తిమింగలాలు ఆహారం తక్కువ తిని పునరుత్పత్తికి తక్కువ కృషి చేస్తాయని, ఫలితంగా నీలి తిమింగలాల జాతి కూడా క్రమక్రమంగా తగ్గిపోతుందని తెలియజేశారు. అలాగే మానవులు చేసే కార్యకలాపాల వల్ల వాతావరణంలో మార్పు సంభవించి, అది మహా సముద్రాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని సైన్స్ చెబుతోంది.కానీ ఈ మహా సముద్రాల నుండి భవిష్యత్తు తరాలు నేర్చుకోవలసిన అంశాలు ఎన్నో ఉన్నాయని ఆయన తెలిపారు. ఇలా నీలి తిమింగలాల స్వరంలో మార్పు శాస్త్రవేత్తలను భయభ్రాంతులకు గురి చేస్తోందని జాన్ రాన్ తెలియజేశారు.

# ఆర్మీ అధికారి Vs స్పైస్‌జెట్ ఎంప్లాయిస్ మధ్య గొడవ.. నలుగురికి గాయాలు.. వీడియో వైరల్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆర్మీ సీనియర్ అధికారి స్పైస్‌జెట్ ఉద్యోగులపై దాడి చేసిన తీరు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పరిమితికి మించిన లగేజీతో వచ్చినందుకు అదనంగా ఫీజు చెల్లించాలి అని స్పైస్‌జెట్ అధికారులు ఆర్మీ సీనియర్ అధికారిని కోరారు. దాంతో ఆయన కోపం వ్యక్తం చేస్తూ.. వారిపై చెలరేగిపోయి విచక్షణారహితంగా ప్రవర్తించారు. ముఖ్యంగా నలుగురు ఉద్యోగులను చితకబాదడంతో ఒకరికి దవడ పగలడం, మరొకరికి వెన్నెముక విరగడం వంటి తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. శ్రీనగర్ విమానాశ్రయంలో జూలై 26వ తేదీన ఈ ఘటన చోటుచేసుకుంది. లెఫ్టినెంట్ కల్నల్ రితేష్ కుమార్ సింగ్ గుల్మార్గ్ లోని హై అల్టిట్యూడ్ వార్ ఫెయిర్ స్కూల్లో పనిచేస్తున్నారు. ఈయన జూలై 26వ తేదీన ఢిల్లీ వెళ్లే స్పైస్‌జెట్ విమానంలో ప్రయాణించాల్సి ఉంది. అయితే ప్రయాణికులు క్యాబిన్ లోకి వెళ్ళేటప్పుడు కేవలం 7 కిలోల బరువు ఉన్న లగేజీని మాత్రమే తీసుకెళ్లేందుకు అనుమతిస్తారు. కానీ ఈయన మాత్రం 16 కిలోల బరువు ఉన్న రెండు బ్యాగులతో విమానాశ్రయంలోకి వచ్చారు. నిబంధనల ప్రకారం అదనపు బరువుకు అదనంగా ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది అని సిబ్బంది చెప్పడంతో.. అదనపు ఛార్జీలు చెల్లించడానికి కల్నల్ సింగ్ నిరాకరించారు. అంతేకాదు వారిపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దుర్భాషలాడుతూ ఊగిపోయారు. వారిని నెట్టుకుంటూ లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారు. దాంతో ఆయనను సిబ్బంది అడ్డుకోబోయారు. దీంతో వారిపై సైన్ బోర్డ్ స్టీల్ స్టాండ్ తీసుకొని దాడికి దిగారు. ఆ దాడిలో ఒక ఉద్యోగి అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోగా.. ఆయనను కాలితో తన్నారు. మరొక ఉద్యోగి ముఖంపై పంచు ఇవ్వడంతో ఆయన దవడ ఎముక విరిగిపోయింది. ముక్కు నుంచి రక్తం కూడా కారింది. అంతేకాదు మరొక ఉద్యోగి వెన్నెముక చిట్లింది.

అక్కడ పరిస్థితి విషమించడంతో అసలు విషయం తెలుసుకున్న సీఐఎస్ఎఫ్ అధికారి మధ్యలో కలగజేసుకొని కల్నల్ సింగ్ ను తిరిగి గేటు వద్దకు తీసుకెళ్లారు. బాధిత నలుగురు ఉద్యోగులను కూడా వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇకపోతే ఈ వీడియో వైరల్ అవ్వడంతో ఆర్మీ వెంటనే దీనిపై స్పందించింది. క్రమశిక్షణకు పెద్దపీట వేస్తామని చెప్పిన ఆర్మీ దర్యాప్తు చేపట్టామని ఒక ప్రకటనలో తెలిపింది. స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. అంతేకాదు ఆ అధికారి పేరును నో ఫ్లై జాబితాలో చేరుస్తామని, ఆ ప్రయాణికుడిపై తగిన చర్యలు తీసుకోవాలి అని స్పైస్‌జెట్ పౌర విమానయాన శాఖకు లేఖ కూడా రాసింది.

# తెలంగాణ ప్రత్యేక ఉద్యమ స్ఫూర్తి ప్రదాత.. మాజీ సీఎం కన్నుమూత



**హైదరాబాద్ పెన్ పవర్:** మూడుసార్లు ముఖ్యమంత్రి.. ఒకసారి కేంద్ర మంత్రి.. 8సార్లు లోక్‌సభ సభ్యుడు, రెండుసార్లు రాజ్యసభ సభ్యుడు.. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని నిర్మించడమే కాదు.. సొంతంగా పార్టీ స్థాపించారు.. చివరకు రాష్ట్రాన్ని సాధించి సీఎం కూడా అయ్యారు.. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఈ నాయకుడు కన్నుమూశారు. అచ్చంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజకీయ ప్రస్థానాన్ని పోలి ఉన్న ఈయన గురించి చెప్పాలంటే.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ప్రత్యక్ష స్ఫూర్తిప్రదాత.

**అటు జార?ండ్ ఏర్పాటు.. ఇటు తెలంగాణ ఉద్యమం**

జార?ండ్ ముక్తిమోర్చా (జేఎంఎం) పార్టీ వ్యవస్థాపకుడు శిబు సోరెన్. 81 ఏళ్ల వయసులో ఆయన ఢిల్లీలో చికిత్స పొందుతూ చనిపోయారు. ఏమిటీ ఈయన ప్రత్యేకత అంటే బిహార్ నుంచి జార?ండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం జేఎంఎం ను నెలకొల్పి ఉద్యమించారు. లాలూప్రసాద్ యాదవ్ వంటి పెద్ద నాయకుడిని ఎదిరించి కూడా ఉద్యమాన్ని కొనసాగించారు. తాను అనుకున్నది సాధించారు. 2000 సంవత్సరంలో కేంద్రంలో అధికారంలో ఉన్న వాజ్ పేయీ ప్రభుత్వం జార?ండ్ తో పాటు ఛత్తీస్ గఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఏర్పాటు చేయడంతో జేఎంఎం, శిబు సోరెన్ లక్ష్యం నెరవేరింది.

–శిబు సోరెన్ ను స్ఫూర్తిగా తీసుకునే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యే, ఉమ్మడి ఏపీ డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ను స్థాపించారు. ఈ విషయాన్ని కేసీఆరే స్వయంగా పలుసార్లు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమానికి కూడా శిబుసోరెన్ మద్దతు పలికారు. కేసీఆర్ తో కలిసి వేదిక పంచుకున్నారు.

కాగా, శిబు సోరెన్ ను అభిమానులు గురూజీ అని ప్రేమగా పిలుచుకుంటారు. ఆయన తెలంగాణ ఉద్యమానికి కూడా పరోక్షంగా గురుగానే మిగిలారు. ప్రస్తుతం బిహార్ లో ఉన్న రామ్ గఢ్ జిల్లాలో పుట్టిన శిబుసోరెన్.. నలుగురు పిల్లలు. ముగ్గురు కుమారులు

(హేమంత్, బసంత్, దుర్గా)లో హేమంత్ సోరెన్ జార?ండ్ సీఎంగా ఉన్నారు. కుమార్తె పేరు అంజలి. శిబూ భార్య రూపీ. కుమారుల్లో దుర్గా 2009లోనే చనిపోయారు. బసంత్ ఎమ్మెల్యేగా ఉన్నారు.

–జార?ండ్‌లోని గిరిజన తెగ అయిన సంతాల్ వర్గానికి చెందిన శిబు 1972లో జేఎంఎంను లెఫ్టిస్ట్ నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఏర్పాటు చేశారు. 28 ఏళ్ల పోరాటం అనంతరం ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు.

–2005లో తొలిసారి జార?ండ్ సీఎం అయ్యారు. మొత్తం మూడుసార్లు సీఎంగా చేసినా ఒక్కసారీ పూర్తికాలం కొనసాగలేదు. కేసీఆర్ తో పాటే 2004లో మన్మోహన్ సింగ్ మంత్రివర్గంలో కేంద్ర మంత్రిగా ఉన్నారు. అయితే, 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేశారు. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో రెండోసారి కేంద్ర మంత్రి పదవి కోల్పోయారు. దేశ చరిత్రలో ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే ప్రథమం. కాగా, ఢిల్లీ హైకోర్టు ఈ కేసులో శిబును నిర్దోషిగా తేల్చింది.

# నడిరోడ్డుపై ఘోర ప్రమాదం.. ఇన్ఫ్లుయెన్సర్ రూ.10కోట్ల లంబోర్ఘిని కారు దగ్ధం.. అసలేం జరిగిందంటే?



**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా అప్పుడప్పుడు కారు లేదా బైక్ నుండి మంటలు చెలరేగడం మనం చూస్తూనే ఉంటాం. కానీ ఒక్కొక్కసారి ఈ మంటలు వ్యక్తుల ప్రాణాలను కూడా బలి తీసుకునే స్థాయికి చేరుకుంటాయి. వెంటనే ప్రయాణికులు అప్రమత్తమైతే ఈ ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు. ఇదిలా ఉండగా ఇప్పుడు నడిరోడ్డుపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఒక ఇన్ఫ్లుయెన్సర్ కి చెందిన ఏకంగా రూ.10 కోట్ల విలువైన లంబోర్గిని కారులో ఉన్నట్టుండి మంటలు చెలరేగాయి. విషయం గమనించిన కార్ యజమాని వెంటనే కారు నుంచి దిగి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అటు స్థానికుల సహాయంతో 10 కోట్ల రూపాయల విలువచేసే ఆ కారులో మంటలు ఆర్పడానికి నీళ్లు , ఇసుకతో చాలాసేపు కష్టపడ్డారు. చివరికి ఆ మంటలు ఆగిపోయాయి. ఇకపోతే ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమి కాలేదు.

అసలు విషయంలోకి వెళ్తే.. ఈ ఘటన బెంగళూరులో చోటు చేసుకుంది. ఆగస్టు 2వ తేదీ శనివారం సాయంత్రం ఈ ఘటన జరగగా.. ఆలస్యంగా వెలుగులోకి రావడం గమనార్హం. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బెంగళూరుకు చెందిన సంజీవ్ అనే వ్యక్తికి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. అటు సోషల్ మీడియా ఇన్ఫ్లు యెన్సర్ గా ఇతడు భారీ పాపులారిటీ సొంతం చేసుకున్నారు. అటు ఇన్స్టాగ్రామ్ లో కూడా దాదాపు రెండు లక్షల మంది ఫాలోవర్స్ ను కలిగి ఉన్నారు. పైగా సంజీవ్ దగ్గర కోట్ల విలువ చేసే కార్లు చాలానే ఉన్నాయి. అందులో ఒకటి 10 కోట్ల రూపాయల విలువ చేసే లంబోర్ఘిని అవెంటడార్ కార్ కూడా ఒకటి. ఇది 2019 సంవత్సరానికి సంబంధించిన మోడల్ స్పోర్ట్స్ కార్ కావడం గమనార్హం. . ఈ కారును తీసుకొని శనివారం సాయంత్రం సంజయ్ రోడ్డుపై వెళ్తున్నాడు. అయితే సడన్గా కారు బ్యాక్ సైడ్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో కారును రోడ్డుపైనే ఆపేసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కార్లో మంటలు చెలరేగడం చూసిన జనం కూడా సంజయ్ కి సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.

అటు స్థానికులు ఇటు సంజయ్ ఇసుక, నీళ్లతో మంటలను ఆర్పడం మొదలుపెట్టారు. చాలా సేపు కష్టపడ్డ తర్వాత మంటలు ఆగిపోయాయి అని తెలుస్తోంది. ఇకపోతే రోడ్డుపై వెళ్తున్న కార్లో ఉన్నట్టుండి మంటలు చెలరేగడానికి అసలు కారణం ఏంటో ఇప్పటివరకు తెలియలేదు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ ప్రమాదంపై సంజయ్ ఏదైనా స్పందిస్తారేమో చూడాలి.

# సృష్టి కేసులో సంచలన విషయాలు.. మరిన్ని అక్రమాలు..?




**హైదరాబాద్ పెన్ పవర్:** మాతృత్వంను ప్రతీ గృహిణి ఆస్వాదించాలనే ఆరాటపడుతుంది. కానీ కొన్ని కొన్ని కారణాల వల్ల అది సాధ్యం కాకపోవచ్చు. కొందరిలో భర్తలో లోపం ఉండడం, మరికొందరిలో భార్యలో లోపం.. ఇలా మాతృత్వానికి దూరం అయ్యే వారు చాలా మంది ఉన్నారు. ఇందులో కొందరు అనాథాశ్రయం నుంచి పిల్లలను తెచ్చుకొని పెంచుకుంటే.. మరికొందరు తన రక్తబంధమే కావాలని కోరుతుంటారు. వారి ఆనందాలను, కలలను నిజం చేసేందుకే ఫెర్టిలిటీ సెంటర్లు వెలిశాయి. ఈ సెంటర్లు చాలా మంది గృహిణులను అమ్మలను చేశాయి. కొందరు మాతృత్వం వరంగా ప్రసాదిస్తామని ఫెర్టిలిటీ సెంటర్లు నడిపిస్తుంటే.. మరికొందరు వ్యాపారంగా నడుపుతూ దంపతులను కష్టాల్లోకి నెడుతుంటారు. ఇటీవల హైదరాబాద్ లో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు వెలుగులోకి రావడంతో సంచలన విషయాలు బయటకువచ్చాయి.

**అసలు విషయం బయటపడింది ఇలానే..**

ఇటీవల ఒక గృహిణి తన బాబుకు క్యాన్సర్ సోకిందని డీఎన్ఏ టెస్టుకు పట్టుబట్టింది. ఈ డీఎన్ఏ టెస్టులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. తన భర్త, తన డీఎన్ఏతో బాబు డీఎన్ఏ మ్యాచ్ కాకపోవడంతో కేసు బయటకు వచ్చింది. ఈ కేసు నడుస్తుండగానే మరో నాలుగు ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. ఐవీఎఫ్ కు వచ్చిన తమకు సరోగసి పేరిట డబ్బులు తీసుకున్నారని కేసులో పేర్కొన్నారు. ఈ మేరకు గోపాలపురం పీఎస్ లో 4 కేసులు నమోదయ్యాయి. వారి మెడికల్ రిపోర్టులు తీసుకువచ్చి ఫిర్యాదు చేస్తున్నారు.

**లక్షలాది రూపాయలు దండుకున్న తీరిది..**

తాము ఐవీఎఫ్ కోసం వస్తే సరోగసిని చూపి తమ వద్ద ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు నమ్రత రూ. 44 లక్షల వరకు తీసుకుందని బాధితులు పేర్కొన్నారు. దీనితో పాటు హైదరాబాద్ కు చెందిన ఒక గృహిణికి సరోగసి చేస్తానని హార్మోన్ ఇంజిక్షన్ ఇచ్చిందని తెలిపింది. ఇలా హాస్పిటల్ కు చెందిన నమ్రతతో పాటు కల్యాణి, సదానందం, చెన్నారావు, సురేఖ, అర్చన, శేషగిరి, శ్రీనివాస్ లపై కేసులు నమోదయ్యాయి. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ గ్యాంగ్ ఎన్ఆర్ఐలను కూడా వదల్లేదని ఫిర్యాదులను చూస్తే తెలుస్తోంది. ఒక ఎన్ఆర్ఐ ఈ ఫెర్టిలిటీ సెంటర్ పై ఫిర్యాదు చేసింది. తమ వద్ద నుంచి రూ. 25 లక్షలు కాజేశారని ఫిర్యాదులో పేర్కొంది. ఇలా చాలా వరకు కేసులు నమోదయ్యాయి. కేసులను పోలీసులు పరిశీలిస్తున్నారు.

**వణుకుతున్న గృహిణులు**

సృష్టి భాగోతం బయటపడడంతో ఫెర్టిలిటీ సెంటర్ అంటేనే పిల్లలు లేని గృహిణిలు వణుకుతున్నారు. తమకు మాతృత్వం కల్పిస్తామని నమ్మ బలికి ఇలాంటి పనులకు ఒడిగడుతున్న సెంటర్ల విషయంలో తల్లులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలకు లక్షలు డబ్బులను దండుకోవడం కరెక్ట్ కాదని అంటున్నారు. ఏది ఏమైనా సృష్టి కేసు నగరంతో పాటు రెండు రాష్ట్రాలను కదిలించింది. ఎన్ఆర్ఐలు కూడా సృష్టి పేరు చెప్తేనే జంకుతున్నారు.

## హైదరాబాద్‌లో నాన్ స్టాప్ వర్షం.. రిచ్ ఏరియాలో రచ్చ లేపిన వాన.. ఎక్కడెక్కడ ఎంత కురిసిందంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం (ఆగస్టు 04) మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. కంటిన్యూగా జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 %ఎఎ% వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 %ఎఎ% వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీమీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీమీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 cm వర్షం కురిసినట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు.

## హైదరాబాదే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న వానలు.. ఈ జిల్లాలకు భారీ వర్ష సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:** పది పదిహేను రోజులు వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులతో తీపి కబురు చెప్పింది. సోమవారం (ఆగస్టు 04) తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త రిలీఫ్ అని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు.మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది.

## పంజాగుట్ట నిమ్స్ దగ్గర భారీ వర్షానికి విరిగి పడిన చెట్టు.. కారు జస్ట్ మిస్.. బైక్ తుక్కతుక్కు..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో వర్షం భయంకరంగా కురుస్తోంది. సోమవారం (ఆగస్టు 04) మధ్యాహ్నం మూడున్నర ప్రాంతంలో మొదలైన వాన.. సాయంత్రం అయినా కూడా వదలకుండా దంచికొడుతూనే ఉంది. వాన బీభత్సానికి రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. కొన్ని ఏరియాల్లో మనిషిలోతు నీళ్లు నిలిచిపోవడంతో వాహనాలు మునిగిపోయాయి. అమీర్ పేట్, మైత్రీవనం ఏరియాల్లో బస్టాప్ లోని కుర్చీలు కూడా మునిగిపోయేలా నీళ్లు నిలిచిపోయాయి. దీంతో భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది.భారీ వర్షానికి పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి వెనుకవైపు పెద్ద చెట్టు విరిగిపడింది. పంజాగుట్ట-బంజారాహిల్స్ రూట్ లో నిమ్స్ వెను చెట్టు విరిగిపడటంతో ట్రాఫిక్ జాం అయ్యింది. చెట్టు విరిగి బైక్ మీద పడటంతో తుక్కుతుక్కు అయిపోయింది. బైక్ ఇకనుంచి ఉపయోగించలేని విధంగా మారిపోయింది. మరోవైపు వానకు మెల్లగా వెళ్తున్న కారు జస్ట్ మిస్సయ్యింది. కారు ముందలిభాగం బ్యానెట్ పై చెట్టు పడటంతో డ్రైవర్ సేఫ్ అయ్యాడు. కారు ముందుభాగం కాస్త డ్యామేజ్ అయ్యింది. పెద్ద ప్రమాదం తప్పడంతో మెల్లగా కారును వెనకకు తీసి ఊపిరి పీల్చుకున్నారు. నాంపల్లి స్టేషన్ రోడ్ లోని కామత్ హోటల్ లోకి భారీగా వర్షపు నీరు చేరుకుంది. హోటల్ లో లంచ్ చేయడానికి వచ్చిన కస్టమర్లు ఇరుక్కుపోయారు. మరోవైపు కూకట్ పల్లి అల్విన్ కాలనీలో రోడ్లు నదుల్లా ప్రవహిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేశాయి. వరదకు రెండు బైకులు కొట్టుకొచ్చాయంటే ఎంత వరద వచ్చిందో అర్థం చేసుకోవచ్చు.

# కొరియన్ నటుడు సాంగ్ యంగ్ క్యూ హఠాన్మరణం.. మృతిపై అనుమానాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** కొరియన్ సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు సాంగ్ యంగ్ క్యూ ( 55) ( %ూశీఅస్త్ర-శీబఅస్త్ర-ఎఐబ%) కన్నుమూశారు. వారం రోజుల క్రితం ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో చిక్కుకోవడం, దాని వల్ల తీవ్రమైన విమర్శలు ఎదుర్కోవడం జరిగింది. ఇప్పుడు ఆయన హఠాన్మరణం సినీ పరిశ్రమను , అభిమానులను ద్రిగ్భాంతికి గురి చేసింది. గేంగ్గి ప్రావిన్స్ లోని యాంగిన్ పట్టణంలో ఉన్న తన టౌన్ హౌస్ సమీపంలో పార్క్ చేసిన వాహనంలో సాంగ్ యంగ్ క్యూ అపస్మారక స్థితిలో కనిపించారని పోలీసులు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. అయితే ఆయన మరణానికి గల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు. సాంగ్ యంగ్ క్యూ మరణంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గత నెలలో సాంగ్ యంగ్ క్యూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో చిక్కుకున్నారు. ఆయన బ్లడ్ లో ఆల్కాహాల్ స్థాయి కూడా ఎక్కువగా ఉన్నట్లు తేలడంతో డ్రైవింగ్ లైసెన్స్ కూడా ప్రభుత్వం రద్దు చేసింది. అంతే కాకుండా ఆయన నటిస్తున్న 'షేక్స్ పియర్ ఇన్ లవ్' అనే నాటకం నుంచి కూడా తొలగించారు. ఈ ఘటన సాంగ్ దశాబ్దాల ఆయన కెరీర్‌కు పెద్ద మచ్చగా మారింది. ఈ వివాదంతో సాంగ్ జీవితం ఒక్కసారిగా తల్లకిందులైంది. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని ఆయన సన్నిహితులు తెలిపారు. మీడియా, ప్రజల నుంచి వచ్చిన విమర్శలకు ఎంతో బాధపడ్డారని చెప్పారు. సాంగ్ యంగ్ క్యూ 1994లో తన నటనా జీవితాన్ని ప్రారంభించారు. ఎన్నో సినిమాలు, టీవీ డ్రామాలు, నాటకాల్లో నటించి మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఈ విషద సమయంలో ఆయన అభిమానులు, సినీ నటీనటులు తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు. అయితే ఆయన మరణంపై అభిమానులు పలు అనుమాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో సాంగ్ మరణానికి అసలు కారణం తేలనుంది.

# సోనియాగాంధీ విషయంలో అదే జరిగింది.. డీకే సంచలన వ్యాఖ్యలు..




**హైదరాబాద్ పెన్ పవర్:** కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గురించి పరిచయం అవసరం లేదు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఆయన చేసిన కృషి, చూపిన తెగువ మామూలుది కాదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఎదురొడ్డి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చారు. కేవలం ఆయన విసిరిన పాచికల వల్లే నేడు కర్ణాటక కాంగ్రెస్ హస్తంలో ఉందన్న వాదనలు ఇప్పటికీ వినిపిస్తున్నాయి. సాధారణ కార్యకర్త నుంచి మొదలైన డీకే జీవితం అంచెలంచెలుగా ఎదిగింది. పార్టీ ముఖ్య నాయకుల సమావేశాలు ఏర్పాటు చేయడం. వాటిని నిర్వహించడం లాంటివి చేస్తూ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ చూపులో పడ్డారు డీకే శివకుమార్. కన్నడనాట సిద్ధరామయ్యకు మంచి గుర్తింపు ఉంది. ఆయన చాలా సార్లు ముఖ్యమంత్రి పదవిలో కొనసాగారు. చివరి సారి సైతం 2023లో కాంగ్రెస్ గెలిచింది. ఈ గెలుపు నేపథ్యంలో పార్టీ ఎవరికి సీఎం పదవి ఇస్తుందోనని అంతా ఆశగా ఎదురు చూశారు. ఆ సమయంలోనే డీకే శివకుమార్ పేరు బాగా వినిపించింది.

**పార్టీని పదవిలోకి తెచ్చింది అతనే..!**

చివరిసారి శాసన సభ ఎన్నికల్లో అధిక సీట్లు సాధించిన కాంగ్రెస్ సిద్ధరామయ్యను సీఎం చేసింది. డీకే శివకుమార్ కు డిప్యూటీ సీఎం ఇచ్చింది. అప్పటి నుంచి చాలా సందర్భాల్లో డీకే సీఎం కాబోతున్నారంటూ పుకార్లు రావడం ప్రారంభమైంది. సిద్ధ రామయ్య, పార్టీ పెద్దలు సైతం ఇది కేవలం పుకార్లు మాత్రమేనని తానే సీఎం అంటూ చెప్పుకస్తున్నారు. అయితే.. కొన్నాళ్లు సీఎం సిద్ధరామయ్య, ఆ తర్వాత డీకే అన్నట్లుగా పార్టీలో అంతర్గతంగా ప్రచారం జరుగుతూనే ఉంది. ఎప్పుడు ఈ చర్చ వచ్చినా పార్టీ తొక్కిపెడుతూ వచ్చింది. ఇటీవల మళ్లీ ఇదే ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు డీకేను సీఎం మార్పు విషయంలో స్పందించాలంటూ కోరారు. దీనికి ఆయన స్పందించారు.

**డీకే వ్యంగ్యస్త్రాలు..**

పదవి అనుభవించిన వారికంటే త్యాగం చేసిన వారికే ఎక్కువ గౌరవం ఉంటుందని ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలు సిద్ధ రామయ్యను ఉద్దేశిస్తూ అన్నట్లు చర్చ జరుగుతోంది. ఇది చెప్పిన ఆయన సోనియా గాంధీ త్యాగం గురించి మాట్లాడారు. 2004లో సోనియా గాంధీ అతిపెద్ద త్యాగం చేసిందని, తనకు అధికారం ముఖ్యం కాదని ప్రధాని పదవిని సైతం వదులుకుందని చెప్పుకచ్చారు. కానీ ఇప్పటికీ చిన్న చిన్న పదవులను కూడా వదులుకునేందుకు కొందరు ఇష్టపడడం లేదని.. కనీసం అధికారంను పంచుకునేందుకు సైతం ఇష్టపడడం లేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు నేరుగా సిద్ధ రామయ్యను ఉద్దేశించనవేనని కర్ణాటకకు మొత్తం అవగతమే.

**డీకే వ్యాఖ్యలతో కన్నడనాట జోరుగా చర్చ..**

డీకే శివకుమార్ నర్మగర్భంగా మాట్లాడడం కన్నడనాట చర్చకు దారి తీసింది. సీఎం పదవి గురించే డీకే మాట్లాడారని తెలుస్తోంది. పదవి పంపకం గురించి మొదలే పార్టీలో చర్చ జరిగిందా..? సిద్ధ రామయ్య పదవిని వదులుకునేందుకు ఎందుకు ఇష్టపడడం లేదు.. దాదాపు రెండేళ్లు పూర్తయిన తర్వాత ఈ టాపిక్ రావడంపై కొంత చర్చ నడుస్తోంది.

# కేటీఆర్ కు కవిత రాఖీ కడుతుందా?



**హైదరాబాద్ పెన్ పవర్:** రాఖీ పండుగ సమీపిస్తున్న వేళ.. కల్వకుంట్ల కవిత, కేటీఆర్ మధ్య బంధం మరోసారి రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో కవిత మాట్లాడుతూ.. "రాజకీయాలు వేరు, బంధాలు వేరు. ఈ ఏడాది అన్నయ్య కేటీఆర్‌కు రాఖీ కట్టుతాను" అని స్పష్టం చేశారు. అయితే ఆ ఇంటర్వ్యూలో ఆమె చెప్పిన కొన్ని విషయాలు, ఆ తర్వాత చేసిన వ్యాఖ్యలు చూస్తే ఆమె మనసులో మాత్రం అసంతృప్తి ఉన్నట్టుగా కనిపిస్తోంది. గతేడాది ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైలులో ఉండటం వల్ల కవిత తన అన్నయ్యకు రాఖీ కట్టలేకపోయారు. ఇప్పుడు ఆమె బయటకు వచ్చి రాజకీయంగా చురుగ్గా ఉన్నప్పటికీ, పార్టీలో ఆమె పరిస్థితి మాత్రం ప్రశ్నార్థకంగా మారింది.

**పార్టీలో మౌనంపై అసంతృప్తి**

ఇంటర్వ్యూ తర్వాత రోజునే కవిత తన అన్న కేటీఆర్‌ను ఉద్దేశించి పరోక్షంగా మాట్లాడినట్టుగా కనిపించింది. "తీన్మార్ మల్లన్న చేసిన వ్యక్తిగత వ్యాఖ్యల్ని ప్రజలు తీవ్రంగా ఖండించారు. కానీ మా పార్టీ నాయకులు మాత్రం మౌనంగా ఉన్నారు" అని మీడియా ముందు వ్యాఖ్యానించారు. అంతేకాకుండా పార్టీలోని సీనియర్ నేతలే తనపై కుట్రలు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. దీంతో బీఆర్ఎస్ లోపలి విభేదాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యాఖ్యలు కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావుల వైపు ఆమె అనుమానాలు ఉన్నట్టుగా రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. రాఖీ వేడుకకు ముందు ఆమె ఇలా పరోక్షంగా విభేదాలను ప్రస్తావించడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చుతోంది.

**జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు, కవిత కౌంటర్**

ఇదే సమయంలో బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి కవితను ఉద్దేశించి చేసిన ఘాటు వ్యాఖ్యలు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయి. "కవిత మేము పట్టించుకోవాల్సినంత నాయకురాలు కాదు. కేసీఆర్ వల్లే ఆమెకు ఎమ్మెల్సీ పదవి దక్కింది. ఆమె స్థానిక ఎన్నికల్లో కూడా గెలిచే స్థాయి లేదు" అని ఆయన అన్నారు. దీనిపై కవిత తీవ్రంగా స్పందిస్తూ జగదీశ్ రెడ్డిని 'లిల్లిపుట్ లీడర్' అంటూ విమర్శించారు. నల్గొండ జిల్లాలో పార్టీ ఘోర పరాజయానికి ఆయనే కారణమని కూడా ఆరోపించారు. కవిత అభిప్రాయం ప్రకారం జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు కేటీఆర్ అనుమతితోనో లేదా ఆయన మెప్పు పొందేందుకో చేస్తున్నట్టుగా ఆమె అనుమానిస్తున్నారు. ఈ రెండింటిలో ఏది నిజమైనా సరే.. అన్న-చెల్లెళ్ల మధ్య అంతర్గత విభేదాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రాఖీ పండగ రోజున కవిత నిజంగా కేటీఆర్‌కు రాఖీ కడతారా, లేదా ఈ రాజకీయ విభేదాల వల్ల వారి బంధం మరింత దూరం అవుతుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే ఆ రోజు వరకు వేచి చూడాల్సిందే.

## బుమ్రా ఆల్ టైమ్ రికార్డ్ సమం: ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించిన మహ్మద్ సిరాజ్





**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రిటన్: ది ఓవల్ స్టేడియం వేదికగా జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన భారత పేసర్ మహ్మద్ సిరాజ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇంగ్లాండ్‌లో జరిగిన ఒక టెస్ట్ సిరీస్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు (23) తీసిన బౌలర్?గా రేర్ ఫీట్ నెలకొల్పాడు. ఇప్పటి వరకు ఈ రికార్డ్ టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా పేరిట ఉండేది. ఇంగ్లాండ్?పై ఒక టెస్ట్ సిరీస్?లో 23 వికెట్లు తీసి ఈ జాబితాలో టాప్?లో ఉన్నాడు బుమ్రా. తాజాగా జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో సిరాజ్ బుమ్రా రికార్డును సమం చేశాడు సిరాజ్. ఈ సిరీస్?లో 23 వికెట్లు పడగొట్టిన మియాబాయ్.. బుమ్రాతో కలిసి సంయుక్తంగా టాప్ ప్లేసులో కొనసాగుతున్నాడు. ఓవల్ టెస్టులో ఐదు వికెట్లతో చెలరేగిన సిరాజ్ మరో ఘనత కూడా సాధించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో ఫైవ్ వికెట్ హాల్ సాధించడం హైదరాబాదీ పేసర్‌కు ఇది ఐదోసారి. తద్వారా టీమిండియా ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ రికార్డును సమం చేశాడు సిరాజ్. అక్షర్ పటేల్ కూడా డబ్ల్యూటీసీలో ఐదు సార్లు ఐదు వికెట్లు సాధించాడు. ఓవరాల్‌గా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత తరుపున అత్యధిక సార్లు ఫైవ్ వికెట్ హాల్ సాధించిన బౌలర్ల జాబితాలో జస్ప్రీత్ బుమ్రా (12) అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత అశ్విన్ (11), రవీంద్ర జడేజా (6) జడేజా ఉన్నారు. ఇక ఓవల్ టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌటైంది. కరుణ్ నాయర్ 57 పరుగులు చేసి టాప్ స్కోరర్?గా నిలిస్తే.. ఇంగ్లాండ్ పేసర్ అట్కిన్సన్ 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ 247 పరుగులకే పరిమితమైంది. సిరాజ్, ప్రసిద్ కృష్ణ తలో నాలుగు వికెట్లు పడగొట్టారు. దీంతో ఇంగ్లాండ్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్‌లో జైశ్వాల్ (118) సెంచరీతో కదం తొక్కడంతో ఇండియా 396 భారీ స్కోర్ చేసింది. టంగ్ ఐదు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. 374 పరుగుల ఛేజింగ్?లో ఇంగ్లాండ్ 367 పరుగులకు ఆలౌటై 6 రన్స్ తేడాతో ఓటమి పాలైంది. తద్వారా ఐదు మ్యాచుల సిరీస్ 2%-%2తో సమం అయ్యింది.

ఇంగ్లాండ్‌లో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు

23 - జస్ప్రీత్ బుమ్రా (2021-22, 9 ఇన్నింగ్స్)

23 - మహమ్మద్ సిరాజ్ (2025, 9 ఇన్నింగ్స్)

19 - భువనేశ్వర్ కుమార్ (2014, 7 ఇన్నింగ్స్)

18 - జహీర్ ఖాన్ (2007, 6 ఇన్నింగ్స్)

18 - ఇషాంత్ శర్మ (2018, 9 ఇన్నింగ్స్)

18 - మహమ్మద్ సిరాజ్ (2021-22, 9 ఇన్నింగ్స్)

## ఇంగ్లాండ్ కిందకి.. ఇండియా పైకి: WTC లేటెస్ట్ పాయింట్స్ టేబుల్ ఇదే!





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో ఓవల్ టెస్టులో విజయంతో టీమిండియా ఆండర్సన్- టెండూల్కర్ ట్రోఫీని 2-2 తో సమం చేసింది. అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఓవల్ టెస్ట్ లో 6 పరుగుల తేడాతో భారత జట్టు థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. చివరి రోజు విజయానికి నాలుగు వికెట్లు అవసరం కాగా.. సిరాజ్ అద్భుత బౌలింగ్ తో టీమిండియా గెలిచింది. తొలి టెస్టు.. మూడో టెస్ట్ లో ఇంగ్లాండ్ విజయం సాధించగా.. రెండో టెస్ట్, ఐదో టెస్టులో భారత్ గెలిచింది. నాలుగో టెస్ట్ డ్రా గా ముగిసింది. ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ముగియడంతో ఇప్పుడు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ పాయింట్స్ టేబుల్ ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం..

ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను సమం చేసిన టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ లో మూడో స్థానానికి దూసుకెళ్లింది. ఐదు మ్యాచ్‌లలో రెండు విజయాలతో 28 పాయింట్లతో 46.66 శాతాన్ని సాధించింది. మరోవైపు ఇంగ్లాండ్ 26 పాయింట్లతో 43.33 శాతంతో నాలుగో స్థానానికి పడిపోయింది. ఇండియాతో లార్డ్స్ వేదికగా ముగిసిన మూడో టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా ఇంగ్లాండ్ కు 2025-27 స్టాండింగ్స్‌లో రెండు ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లను ఇంగ్లాండ్ కోల్పోయింది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ రూల్స్ లో భాగంగా ఆర్టికల్ 16.11.2 ప్రకారం ఒక జట్టుకు ప్రతి తక్కువ ఓవర్‌కు ఒక పాయింట్ జరిమానా విధించబడుతుంది. ఇంగ్లాండ్ రెండు ఓవర్లు ఆలస్యం వేసిన కారణంగా రెండు పాయింట్లలో కొత్త విధించారు. వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా గత నెలలో మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 3-0 తేడాతో విజయం సాధించిన తర్వాత అగ్రస్థానంలో కొనసాగుతుంది. శ్రీలంక (66.66) రెండో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్, వెస్టిండీస్ వరుసగా ఐదు, ఆరో స్థానాల్లో నిలిచాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో న్యూజిలాండ్, పాకిస్తాన్, సౌతాఫ్రికా ఇంకా ఎలాంటి మ్యాచ్‌లు ఆడలేదు. భారత్ తమ తర్వాత టెస్ట్ మ్యాచ్ ను అక్టోబర్ 2 నుంచి వెస్టిండీస్ పై ఆడనుంది.

## అతడొక నిజమైన యోధుడు.. టీమిండియా పేసర్‌పై రూట్ ప్రశంసలు





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాలో ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ జట్టు కోసం ఎంతలా పరితపిస్తాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పుడు బౌలింగ్ ఇచ్చినా అలసిపోకుండా వేస్తాడు. రెస్ట్ లేకుండా మ్యాచ్ లు ఆడేందుకు సిద్ధంగా ఉంటాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియాతో బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో అన్ని మ్యాచ్ లు ఆడిన సిరాజ్.. ఆ తర్వాత మొత్తం ఐపీఎల్ ఆడాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే ప్రస్తుతం ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో తన బెస్ట్ ఇస్తున్నాడు. సిరాజ్ పట్టుదలను ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ జో రూట్ ప్రశంసించాడు. ఈ టీమిండియా పేసర్ పై పొగడ్తల వర్షం కురిపించాడు. ఇండియా, ఇంగ్లాండ్ ఐదో టెస్ట్ నాలుగో రోజు ఆట ముగిసిన తర్వాత సిరాజ్ గురించి రూట్ మాట్లాడాడు. " సిరాజ్ ఒక నిజమైన యోధుడు. ప్రతి జట్టు అలాంటి ప్లేయర్ ఉండాలని కోరుకుంటుంది. జట్టు కోసం తన 100 శాతం ఇస్తాడు. అతనికి తగిన గుర్తింపు ఇవ్వాలి. గొప్ప వ్యక్తిత్వం కలవాడు". అని సిరాజ్ పై రూట్ ప్రశంసలు వర్షం కురిపించాడు. ఓవల్ వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్ విషయానికి వస్తే తొలి ఇన్నింగ్స్ లో సిరాజ్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. దీంతో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 247 పరుగులకే ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్ లోనూ అద్భుతంగా బౌలింగ్ చేసిన సిరాజ్ 26 ఓవర్ల పాటు బౌలింగ్ చేసి రెండు వికెట్లు పడగొట్టాడు.ఓవల్ వేదికగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఐదో టెస్టులో టీమిండియా అదిరిపోయే కంబ్యాక్ ఇచ్చింది. రూట్ (105), బ్రూక్ (111) సెంచరీలతో మ్యాచ్ మీద ఆశలు వదిలేసుకున్న మన జట్టు అదిరిపోయే ఆట ఆడింది. టీ విరామానికి ముందు బ్రూక్ ను ఔట్ చేసిన టీమిండియా ఆ తర్వాత చివరి సెషన్ లో బెతెల్ (5)తో పాటు సెంచరీ హీరో రూట్ (105)ను ఔట్ చేసి మ్యాచ్ లోకి వచ్చింది. ప్రస్తుతం ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో 6 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. క్రీజ్ లో ఓవర్ టన్ (0), జెమీ స్మిత్ (2) ఉన్నారు. ఇంగ్లాండ్ గెలవాలంటే మరో 35 పరుగులు చేయాలి.

## ఏంది సామి అరాచకం.. ఒక్క పాటతో ఈ రేంజ్ హైపా

ఏ సినిమాకైనా టీజర్, ట్రైలర్ తో హైప్ క్రియేట్ అవుతుంది. కానీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాత్రం అందుకు పూర్తిగా భిన్నం. ఆయన లీడ్ రోల్ లో డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తున్న ఓజీ సినిమాకు వేరే లెవెల్ లో హైప్ క్రియేటైంది. అదంతా టీజర్ తోనో, ట్రైలర్ తోనో కాదు.. కేవలం ఒక్క పాటతోనే. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి శనివారం ఓ పాట రిలీజైంది. ఇది సినిమాపై అంచనాలు అమాంతం పెంచేసింది. అలా తొలి పాటతో ఓజీ ప్రమోషన్లు షురూ అయ్యాయనే చెప్పుకోవాలి.అయితే ఆ పాట రిలీజ్ విషయంలో మేకర్స్ తొలి నుంచీ ఓ పక్కా ప్లాన్ ప్రకారం ముందుకెళ్లారు. శనివారం ఈ పాట రిలీజ్ చేస్తున్నామని చెప్పి.. మ్యూజిక్ డైరెక్టర్ థమన్ కొంతమేర సోషల్ మీడియాలో ప్రమోషన్స్ చేశారు. డైరెక్టర్ తో పాట లీక్ అయ్యిందని చేసిన ఫ్రాంక్ కాల్ ఇందులోని భాగమే. అలా పవర్ స్టార్ ఫ్యాన్స్ మూడ్ ను హరిహర వీరమల్లు రిజల్ట్ నుంచి బయట పడేశారు. ఈ విధంగా పాటపై ఫుల్ బజ్ క్రియేట్ చేశారు.మొదట్నుంచీ అంచనాలు ఉన్నట్లే థమన్ ఈ పాటను గ్రాండ్ గా డిజైన్ చేశారు. మ్యూజిక్, పాట లిరిక్స్, బీజీఎమ్ తో ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించారు. ఒక్క పాటతో సోషల్ మీడియాను షేక్ చేశారు. థమన్ అందించిన మ్యూజిక్ వేరే లెవెల్ ఉందంటూ ఫ్యాన్స్ సైతం ఫుల్ సాటిపై అయ్యారు. ఇక ఈ పాటకు థియేటర్లు బద్దలవడమే ఆలస్యం అంటూ కామెంట్లు చేస్తున్నారు.ఈ పాటతో ఓజీ పై హై లెవెల్ బజ్ క్రియేట్ అయ్యింది. సోషల్ మీడియాలో పవన్ స్టార్ ఫ్యాన్స్ హంగామా వేరే లెవెల్ లో ఇంది. 24 గంటల్లోనే ఈ పాటకు 6.5 మిలియన్ వ్యూస్ వచ్చాయి. దీంతో ఇది టాప్ ట్రెండిగ్ లో కొనసాగుతోంది. మరోవైపు సూపర్ స్టార్ రజనీకాంత్ కూలీ సినిమా ట్రైలర్ కూడా నిన్నే రిలీజ్ అయ్యింది.ఆ ట్రైలర్ కు ధీటుగా ఈ ఓజీ పాట ట్రెండింగ్ లో ఉంది. ఇది చూసిన నెటిజన్లు ఏంది ఒక్క పాటతో ఇంత హైప వస్తుందా అని షాక్ అవుతున్నారు. ఇక ఈ పాట థియేటర్లలో రచ్చ రచ్చ చేస్తుందని ఇప్పటికే ఫ్యాన్స అంచనాలు పెంచుకుంటున్నారు. కాగా, సుజిత్ తెరకెక్కించిన ఈ సినిమా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. ఇందులో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తుంది. థమన్ సంగీతం అందిస్తుండగా.. డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు.





ఐశ్వర్య రాజేష్ గోల్డెన్ ఆరా ప్రకాశవంతంగా మెరిసింది




దివ్య భారతి పసుపు రంగులో స్టన్స్ చేస్తూ, కింగ్స్టన్ యొక్క థ్రిల్స్‌కి జీవం పోసింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com